ప్రజాశక్తి

గురువారం 22 జూన్ 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

యోగా సరైన జీవన మార్గం

స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యోగా మన వారసత్వ సంపదని, ఆరోగ్యవంతమైన, ఉన్నతమైన వ్యక్తిగా తీర్చిదిద్దుకోవడానికి ఇది సరైన జీవన మార్గమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి. కష్ణ బాబు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం ఏ కన్వెన్షన్ సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వ ఆయుష్ శాఖ నిర్వహించిన యోగా శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కష్ణబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందన్నారు. దీనిలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో 10,032, పట్టణ ప్రాంతాల్లో 5,000 హెల్త్ వెల్ నెస్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎలు మల్లాది విష్ణువర్ధన్, వెలంపల్లి శ్రీనివాసరావు, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీ రావు, ఆయుష్ శాఖ కమిషనర్ డా.ఎస్.బి. రాజేంద్ర కుమార్, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ విసి డాక్టర్ కోరుకొండ బాబ్జి, స్థానిక కార్పొరేటర్, గుంటూరు బుద్ధ యోగా ఫౌండేషన్ విద్యార్థులు, స్థానిక విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా ఎంజి కృష్ణబాబు జ్యోతి ప్రజ్వలన చేసి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సామూహిక యోగా శిబిరంలో పాల్గొని యోగా ప్రాధాన్యతను వివరిస్తూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

ప్రతి ఇల్లూ యోగా సాధనకు నిలయంగా మారాలి : కలెక్టర్ డిల్లీరావు

మనసు, శరీరం ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులతో కూడిన సమాజం కోసం ప్రతి ఇల్లు యోగా సాధనకు నిలయంగా మారాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీ రావు అన్నారు. అమరావతి యోగ అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యోగ సాధకులతో యోగాసనాలు వేయించారు. తొలుత 500 మంది యోగ సాధకులతో 'యోగ ఫర్ వెల్నెస్' నినాదంతో నిర్వాహకులు ర్యాలీ నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు డి.వి. నాగేశ్వరరావు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వ ఆయుష్ శాఖ నిర్వహించిన యోగా శిబిరంలో ఎం.టి.కృష్ణబాబు, ఎస్.డిల్లీరావు, మల్లాది విష్ణు తదితరులు

అంబేద్కర్ స్మృతివనం పనులను పరిశీలిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

నిర్ణీత వ్యవధిలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణం పూర్తి

మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి - విజయవాడ : భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భావజాలాన్ని, ఆలోచనలను రాష్ట్ర ప్రజలకు తెలియజేసేలా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పం మేరకు 125 అడుగుల విగ్రహ ప్రతిష్టాపన నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా పనులు జరుగుతున్నాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. బుధవారం స్వరాజ్ మైదానంలో విగ్రహ ప్రతిష్టాపన స్థలంలో విగ్రహ నిర్మాణ పనులను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే ఇంత భారీ విగ్రహం ప్రతిష్టాపన జరగలేదన్నారు. 80 అడుగుల పెడస్టల్‌పై 125 అడుగుల (మిగతా 6లో)

'జగనన్న సురక్ష' బాధ్యత కమిషనర్లు, ఎంపిడిఒలదే

కలెక్టర్ ఢిల్లీ రావు

ప్రజాశక్తి - విజయవాడ : ఖరీఫ్ సీజన్లో అర్హత ఉన్న ప్రతి ఒక్క రైతుకు సీసీఆర్‌సి కార్డులు అందజేయాలని, జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు కమిషనర్లు, ఎంపిడివోలు పూర్తి బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లాలోని స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనుర్లు, ఎంపిడివోలు, మండల వ్యవసాయ శాఖ అధికారులతో క్రాప్ కల్టివేటర్ రైట్స్ కార్డు (సీసీఆర్సీ కార్డులు), జగనన్న సురక్ష, జగనన్న లేఅవుట్లో గహ నిర్మాణాలు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, నాడు నేడు, జగనన్న తోడు తదితర అంశాలపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ సీసీఆర్‌సి కార్డులను నిర్ణీత సమయానికి పంట ప్రారంభ దశలోనే అందజేస్తేనే కౌలు రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 23న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈనెల 24వ తేదీ నుండి వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ఈ కార్యక్రమం గురించి వివరించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ రకాల వ్యక్తిగత ధృవీకరణ పత్రాల జారీకి వినతులు స్వీకరించాలన్నారు. అవసరాలు సేకరించడంపై, అనంతరం నిర్వహించే క్యాంపులపై కమిషనర్లు, ఎంపీడీవోలు పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. జగనన్న లేఔట్‌లోని గహ నిర్మాణాలు డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. గహనిర్మాణాల్లో వెనుకబడి ఉన్న మండల అధికారుల పనితీరుపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గహ నిర్మాణాల్లో బేస్మెంట్, ఆపై స్థాయిలో ఉన్న నిర్మాణాల పనులపై సమీక్షించారు. జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ నూరు శాతం పూర్తి కావాలని, ఇంకా పంపిణీ చేయాల్సిన పాఠశాలలపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. పి సంపత్ కుమార్, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్, డిఆర్‌డిఏ కె. శ్రీనివాస్, హౌసింగ్ పిడి రజిని కుమారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.నాగమణమ్మ, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ జి.మహేశ్వరరావు, డిసివో సిహెచ్ శైలజ, ఐసిడిఎస్ పీడీ జి ఉమాదేవి, గ్రామ వార్డు సచివాయ ప్రత్యేక అధికారి కె.అనురాధ, జిల్లా మున్సిపల్ కమిషనర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడివోలు, తహాశీల్దార్లు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

నత్తనడకన నాడు నేడు పనులు

- రెండో దశ కింద ఎన్టీఆర్ జిల్లాలో 586 పాఠశాలలు ఎంపిక
- 518 స్కూళ్లకే అనుమతులు మంజూరు
- వసతుల కల్పన, నిర్మాణాల కోసం రూ.234 కోట్లు విడుదల

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

రెండో దశ నాడు నేడు పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమైనా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం ప్రభుత్వం తలపెట్టిన సెకండ్ ఫేజ్ నాడు నేడు పనులు సకాలంలో పూర్తి కాలేదని పలువురు ఆక్షేపిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో నాడు నేడు రెండో దశ కింద మొత్తం 586 పాఠశాలలను ఎంపిక చేశారు. అయితే వాటిని ఆ తర్వాత తగ్గించారు. 68 పాఠశాలలను తగ్గించి తక్కిన 518 స్కూళ్లల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని నిర్ణయించారు. ఎకొండూరు మండలంలో 17, చందర్లపాడులో 39, జి కొండూరులో 12, గంపలగూడెంలో 31, ఇబ్రహీంపట్నంలో 20, జగ్గయ్యపేటలో 46, కంచికచర్లలో 31, మైలవరంలో 30, నందిగామలో 26, పెనుగంజిప్రోలులో 27, రెడ్డిగూడెంలో 29, తిరువూరులో 28, వత్సవాయిలో 18, వీరుల్లపాడులో 19, విజయవాడ రూరల్‌లో 17, విజయవాడ అర్బన్‌లో 89, విస్సన్నపేటలో 39 పాఠశాలలకు అనుమతులిచ్చారు. మరుగు దొడ్లు, తాగు నీటి సౌకర్యం, టేబుల్స్, కరెంట్, ఫ్యాన్లు, గ్రీన్ బోర్డులు వంటి సదుపాయాల నిమిత్తం రూ. 104.65 కోట్లు మంజూరు చేశారు. మరో వైపు మంజూరైన మొత్తం పాఠశాలల్లో 166 పాఠశాలలకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని నిర్ణయించారు. అధికంగా చందర్లపాడులో 19, గంపలగూడెంలో 13, మైలవరంలో 17, నందిగామలో 10, పెనుగంజిప్రోలులో 13, తిరువూరులో 17, విజయవాడ అర్బన్‌లో 34 పాఠశాలలకు ప్రహరీ గోడలు కట్టాలని నిర్ణయించారు. తక్కువగా విజయవాడ గ్రామీణంలో 1, వత్సవాయిలో 8, ఇబ్రహీంపట్నంలో 3, జికొండూరులో 2, ఏకొండూరులో 3 స్కూళ్లకు కాంపౌండ్ వాల్స్ నిర్మించాలని నిర్ణయించారు. వీటి కోసం అదనంగా రూ. 10.94 కోట్లు కేటాయించారు. అంతేకాకుండా మరో 251 స్కూళ్లల్లో అదనపు తరగతి గదులు నిర్మించాలని నిర్ణయించారు. విజయవాడ అర్బన్‌లో అధికంగా 33, జగ్గయ్యపేటలో 29 పాఠశాలల్లోను, తక్కువగా ఏకొండూరులో 6, ఇబ్రహీంపట్నంలో 8, విజయవాడ గ్రామీణం, విస్సన్నపేటలో 8 చొప్పున పాఠశాల్లో అదనపు తరగతి గదులు నిర్మించనున్నారు. ఈ నిర్మాణాలను రూ. 118 కోట్లు మంజూరు చేశారు. ఇలా రెండో దశ నాడు నేడు పనుల నిమ్తితం మొత్తం రూ.234 కోట్లు మంజూరు చేశారు. అయితే నాడు నేడు పనుల కోసం మంజూరు చేసిన నిధుల్లో ఇప్పటి వరకు రూ.70 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అంటే కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారు. దీంతో పనులు ఏ స్థాయిలో జరుగుతున్నాయో అర్థం అవుతుంది. విద్యా సంవత్సరం మొదలు పెట్టే నాటికి నాడు నేడు పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో వర్కులు ప్రారంభించినా నేటికీ అసంపూర్తిగానే కొనసాగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

- పలుచోట్ల ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - హెల్త్ యూనవర్సిటీ : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలన నుసరించి ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ డాక్టర్లు,సిబ్బంది బుధవారం హాస్పిటల్ ప్రాంగణంలో యోగ సాధన చేసారు. ఈ సందర్భంగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.పోతినేని రమేష్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వైద్య వత్తిలో ఉన్నవారు ఎక్కువగా ఒత్తిడికి లోనవతున్నారని దాని ప్రభావం పనిచేసే ప్రదేశంలోను,వ్యక్తిగత జీవితంపై కూడా పడుతుందని తెలియచేసారు. ఒక జీవన విధానంగా యోగా సాధనను ప్రతి ఒక్కరూ అవలంభించాలని శారీరకంగా,మానసికంగా మనిషిని పరిపూర్ణుడుగా చేసే శక్తి యోగాకు ఉన్నదని అలాగే చెడు ఆలోచనలు రాకుండా సానుకూల దక్పథం కలిగి ఉండేలా కూడా చేస్తుందని తెలియచేశారు. గత 23 సంవత్సరములుగా హాస్పిటల్ ప్రాంగణంలో సుశిక్షితులైన సర్టిఫైడ్ యోగా టీచర్లు వైద్యులు,సిబ్బంది మరియు రోగులకు యోగా శిక్షణ ఇస్తున్నారని శాస్త్రీయంగా మంచి ఫలితాలు వస్తున్నాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. సుబ్బారెడ్డి, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్.సుమ, వైద్యులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మైలవరం:** యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల యన్.యస్.యస్.యూనిట్ విభాగం, యన్.సి.సి విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ యోగా సనాలను నేర్పించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు ధ్యానం వల్ల కలిగే ఉపయోగాలను వివరిస్తూ ధ్యానం చేయించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ ఎటువంటి ఖర్చు లేకుండా క్రమ శిక్షణ తో యోగాను అభ్యసిస్తే ఆరోగ్య వంతులు కాగలరని, తద్వారా మానసిక ఒత్తిడిని, చిరాకులను జయించవచ్చు అన్నారు. యన్.యస్.యస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. బి.శివహరి ప్రసాద్, కళాశాల యోగా మాస్టర్ జె.డి.వి.ప్రసాద్, డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, యన్.సి.సి విభాగపు ఇన్ ఛార్జ్ ఆర్.పవిత్ర, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - విజయవాడ రూరల్ :** ఏ వయస్సులో ఉన్న వారైనా యోగా చేస్తే ఆరోగ్యంగా ఉంటారని జిల్లా నీటి నిర్వహణ సంస్థ (డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ (పిడి) జె సునీత అన్నారు. యోగాతో అలసట, మానసిక ఒత్తిడిని చాలా వరకు అధిగమించొచ్చని చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు డ్వామా ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ మండలం నున్నలో బుధవారం నిర్వహించారు. రాష్ట్రంలో తొలిసారిగా ఉపాధి హామీ పథకం కార్మికులు యోగా సనాలు వేశారు. ఉపాధి కార్మికులతో ఆయుష్ యోగా ఇన్‌స్ట్రక్టర్ ఎం రజనీకుమారి ఆసనాలు వేయించారు. రోలార్ ప్రక్రియతో బ్యాక్ పెయిన్‌ను ఏవిధంగా నివారించవచ్చో యోగాచార్య పోలారెడ్డి నాగిరెడ్డి ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ కార్యక్రమంలో నున్న పంచాయతీ కార్యదర్శి జిటివి రమణ, డ్వామా ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం :** యోగాసనాలతో శారీరక మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుందని డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ మహాభాష తెలిపారు. స్థానిక డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో బుధవారం కళాశాల ప్రాంగణం నందు యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మస్తాన్‌వలీ జాఫర్ సాదిక్ నాగుల్‌మీరా అధ్యాపకులు సంతోష్ మురళి బందగి బేగ్ పాల్గొన్నారు. **విజయవాడ:** చిన్నతనం నుంచి యోగా సనాలు ఒక అలవాటుగా మార్చుకుంటే శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు విద్యార్థులలో ఏకాగ్రతను కూడా పెంపొందిస్తుందని వాణిజ్య పనుల శాఖ ఉన్నతాధికారి కె. రవి భాస్కర్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎనికే పాడులోని విజ్ఞాన విహార ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పరీక్ష సమయంలో నిత్యం యోగ సాధన చేసే విద్యార్థులు ఒత్తిడి లేకుండా చాలా సులువుగా ప్రశ్నలకు జవాబు రాయగలిగే గ్రహణశక్తి పెరుగుతుం దన్నారు. గతంలో మన పూర్వీకులు ఇదే విషయాన్ని నిరూపించారని గుర్తు చేశారు. ఆధునిక కాలంలో మానసిక శాస్త్రవేత్తలు కూడా దీనిని పరిశోధన చేసి మరీ అంగీకరించారని పేర్కొన్నారు. చిన్నారులలో తరచుగా వచ్చే చిన్నచిన్న అనారోగ్యాలు సైతం యోగ సాధన వల్ల దూరమవుతాయన్నారు. పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు సీతామహాలక్ష్మి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమాన్ని ఉప ప్రధానోపాధ్యాయురాలు జి. శైలజ నిర్వహించారు. **ప్రజాశక్తి - భవానీపురం :** శ్రీ వెంకటేశ్వర యోగా సేవ కేంద్రం, కెసి పబ్లిక్ స్కూల్ నిత్య సాధన సాధకులు నేరుసు సీతారామయ్య ఆధ్వర్యంలో బుధవారం గుప్తా సెంటర్‌లోని కన్యకా పరమేశ్వరి కళ్యాణ్ మండపం దగ్గర మోగా దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వివిధ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసి పబ్లిక్ స్కూల్ నిత్య సా ధకులు సీతా రామయ్య, కేసి స్కూలు పిల్లలు పాల్గొని యోగాసనాలు చేశారు. అలాగేఅంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు భవానీపురం అప్‌కాస్ట్ (సైన్సు సెంటర్) నందు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో 100 మంది విద్యార్థులు చేత యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరంలోని పుచ్చలపల్లి సుందరయ్య మునిసిపల్ స్కూలు విద్యార్థులు, తాడేపల్లి జడ్జీ హైస్కూల్, అరవింద స్కూల్‌కు చెందిన 100 మంది విద్యార్థులు చేసిన యోగ విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. సైన్ సెంటర్ సీఈవో జయరాంరెడ్డి, ప్రాజెక్టు ఆఫీసర్ హుస్సేన్, యోగా టీచర్స్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - వన్‌టౌన్ :** విద్యార్థులకు చదువు వలన ఏర్పడే మానసిక ఒత్తిడి యోగాతో మటుమాయం అవుతుందని 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు చెప్పారు. బుధవారం పాఠశాలకు చెందిన ఎనిమిదవ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్‌సిసి విద్యార్థులకు కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు యోగాసనాలు వేయించారు. ఎన్‌సిసి అధికారి బ్రహ్మేశ్వరరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. **ప్రజాశక్తి కంచికచర్ల :** కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యద్దనపూడి ఆనంద జోష్ణ , పంచాయతి సెక్రటరీ సయ్యద్ ఖదీర్ మిర్జా వలి, పంచాయతి జూనియర్ అసిస్టెంట్ వెల్లంకి రామారావు, యోగా గురువు అర్లప్ప పాల్గొన్నారు. **ప్రజాశక్తి - తిరువూరు :** వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో తిరువూరు పట్టణంలోని ఆర్య వైశ్య కల్యాణ మం దిరంలో యోగ దినోత్సవం నిర్వహిం చారు. ఈసందర్భంగా యోగ గురువు పూర్ణజ్యోతిని వాసవి క్లబ్స్ సభ్యులు శాలువా కప్పి సత్కరించి, కేక్ కట్ చేసి పండ్లు, డ్రై ఫ్రూట్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే తిరువూరు శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈసం దర్భంగా యోగా టీచర్ జి.పూర్ణ జ్యో తి, ఆధ్యాత్మిక నిపుణులు వెంకటరెడ్డి, కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ రంగా నాగేంద్ర బాబు, చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వ రరావు, సెక్రటరీ ఊటుకూరు సుబ్రహ్మ ణ్యం, కరస్పాండెంట్ పోట్రు నాగేశ్వర రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** వ్యవసాయం మార్కెట్ యాడ్ ఆవరణలో యోగ సాధకుల సంఘం, హిందూ చైతన్య వేదికల సంయుక్త ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. హిందూ చైతన్య వేదిక మరియు యోగసాధకుల సంఘం ప్రతినిధులు డి రవీందర్, పి వెంగళరావు, ముత్యాల సైదేశ్వర రావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. అలాగే విజ్ఞాన్ స్కూల్ నందు విద్యార్థులతో యోగ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా గాయత్రీ మహిళా యోగ సమితి అధ్యక్షురాలు శ్రీమతి లీలావతి హాజరయ్యారు. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి తదితరులు పాల్గొన్నారు. అలాగే జగ్గయ్యపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడి కే శ్రావణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి యం శోభరాణి తదితరులు పాల్గొన్నారు.

రమేష్ ఆస్పత్రిలో...

వన్‌టౌన్‌లో...

యోగా చేస్తున్న డ్వామా పీడీ

అనుమతిలేని పాఠశాల మూసివేత

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : మండల పరిధిలోని తోటచర్ల గ్రామంలో అనధికారికంగా నిర్వహిస్తున్న సాహితీ కాన్వెంట్ పాఠశాలను ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుపుతున్నట్లు గుర్తించిన మండల విద్యాశాఖాధికారి రవీంద్ర నాయక్ బుధవారం పాఠశాలపై క్రిమినల్ కేసుతో నోటీసు జారీ చేశారు. గత సంవత్సరం కూడా ఈ పాఠశాల ను మూసివేయడంమైనదని, మరల ఈ సంవత్సరం కూడా పాఠశాల అనధికారికంగా నిర్వహిస్తున్న సమాచారంతో నోటిసులు జారీచేసినట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తింపు లేని పాఠశాల లో చదివించ రాదని, మోసపోవద్దని, విద్యార్థుల భవిష్యత్తు నష్టపోకూడదని తెలిపారు. నోటీసు తీసుకున్న యాజమాన్యం మళ్ళీ పాఠశాలతెరిస్తే క్రిమినల్ కేసు తోపాటు జరిమాన విధించడం జరుగుతుందని అన్నారు. ఈ పాఠశాల కారణంగా ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడు ఉపాధ్యాయుల పోస్టులు రద్దు అయిన విషయం గ్రామస్తులు తెలుసుకోవాలని కోరారు.

డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-తిరువూరు : తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023- 24 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి ఆన్ లైన్ ద్వారా అడ్మిషన్లు చేసు కునేందుకు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపా ల్ శీలం సుశీలరావు తెలిపారు. ప్రభు త్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధా నాన్ని అనుసరించి ఈవిద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రోగ్రా ములు సింగిల్ మేజర్‌గా మారాయని తెలిపారు. అం టే ప్రతి ప్రోగ్రాంలోను ఇప్పటివరకు అమల్లో ఉన్న మూడు మేజర్ సబ్జెక్టు లకు బదులుగా సింగిల్ మేజర్ సబ్జెక్టును, ఒక మైనర్ మేజర్ సబ్జెక్టును విద్యార్థులు ఎంచుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. కళాశాలలో బిఏ హిస్టరీ మేజర్ అండ్ ఎకనా మిక్స్ మైనర్, బికాం కంప్యూటర్స్ అప్లికేష న్స్ మేజర్ అండ్ ఎకనామిక్స్ మైనర్, బిఎస్సీ కంప్యూ టర్ సైన్స్ మేజర్ అండ్ మ్యాథమెటిక్స్ మైనర్, బిఎస్సీ జువాలజీ మేజర్ అండ్ బోటనీ మైనర్ గ్రూపులు అందుబాటులో ఉన్నాయని, ఈనెల 24వ వరకు మాత్రమే ఆన్ లైన్ చేసుకునే అవకాశం ఉందన్నారు.

బుక్ కీపర్‌ను తొలగించాలని ఫిర్యాదు

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలోని చింతల నర్వ గ్రామానికి చెందిన బుక్కీపరును తొలగించాలని బుధవారం ఆ గ్రామ స్వయం సహాయక సంఘాల సభ్యులు ఫిర్యాదు చేశారు. గ్రామంలో బుక్ కీపర్ గద్దల సుజాత అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు. గ్రామం నుండి పెద్ద సంఖ్యలో మూకుమ్మడిగా ఐకెపి కార్యాలయానికి పేర్కొన్నారు. సుజాత పై పలు ఆరోపణలు చేస్తూ లికిత పూర్వకంగా ఐకెపి ఏరియా కోఆర్డినేటర్ రాజేశ్వరి అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ, గ్రామంలో పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని, అందులో సమస్యలు తలెత్తితే బాధ్యతల నుండి తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఏపిఎం ఆనంద్ సిసి అనంతలక్ష్మి గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకంలో 'పైడిమర్రి' చిత్రం

ప్రజాశక్తి - తిరువూరు : నిత్యం పాఠశాలలో ఆలపించే భారత దేశం బినా మాతభూమి ప్రతిజ్ఞ రచ యిత పైడిమర్రి వెంకట సుబ్బారావు ఫోటోను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొమ్మి దవ తరగతి నూతన తెలుగు పాఠ్య పుస్తకంలో ప్రతిజ్ఞ వద్ద ఆయన పేరుతో పాటు ముద్రించడం పట్ల జెవివి జిల్లా కార్యదర్శి ఎం.రాం ప్రదీప్ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. పైడిమర్రి పేరును దేశ వ్యాప్తంగా పాఠ్య పుస్తకాలలో ము ద్రించాలని జనవిజ్ఞానవేదిక దశాబ్ద కా లంగా వివిధ ప్రభుత్వాలకు వినతి పత్రాలను అందిస్తుందని, వివిధ వర్గాల వారి వినతి మేరకు 2015లో తెలుగు రాష్ట్రాలలోని పాఠ్య పుస్తకాలలో ప్రతి జ్ఞ వద్ద తొలిసారి పైడిమర్రి పేరు చేర్చా రని, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ లోని 6వ తరగతి తెలుగు పాఠ్య పుస్తకంలో పైడిమర్రి జీవిత చరిత్రని చేర్చారని రాం ప్రదీప్ తెలిపారు. దేశానికి జాతీయ ప్రతిజ్ఞను అందించిన పైడిమర్రి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను జరపాలని రాంప్రదీప్ ఈసందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : సమాజంలో ఉపాధ్యాయ వత్తి ఎంతో పవిత్రమైనదని ,ఎక్కడ ఉన్నా పాఠశాల అభివద్ధి కోసం పని చేయాలని పాఠశాల విద్య కమిటీ చైర్మన్ బత్తుల వెంకట నర్సు, ప్రధానోపాధ్యాయురాలు కే జలజ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి బదిలీ అయిన ఉపాధ్యాయులు బి కోటేశ్వరరావు, నల్లూరి పద్మ, జివి రామకష్ణ, హరి, సుందరి ధనలక్ష్మి లకు చైర్మన్ వెంకట నర్సు సత్కరించారు.

రీవాల్యుయేషన్ ఫీజులు తగ్గించాలని ఆందోళన

ప్రజాశక్తి -తిరువూరు : భారతి విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తిరువూరు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభు త్వ డిగ్రీ కళాశాల దగ్గర నుండి బోస్ బొమ్మ సెంటర్ వరకు పెంచిన సెమిస్టర్ రీవా ల్యుయేషన్ ఫీజులు తగ్గించాలని నినాదాలు చేసుకుంటూ విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ కృష్ణయూనివ ర్సిటీ పరిధిలో జరుగుతున్న డిగ్రీ పిజీ సెమిస్టర్ పరీక్షలు పేపరు వాల్యూషన్ సక్రమంగా చేయడం లేదని ఆరో పించారు. వీటితో పాటు సెమిస్టర్ పరీక్ష లు సిలబస్ పూర్తి కాకుండానే విద్యార్థులకు నిర్వహిస్తున్నారన్నారు. పరీక్ష పేపర్లను సరిగ్గా వాల్యూషన్ చేయకపోవడం వల్ల బాగా చదివే విద్యార్థులు కూడా దీని వల్ల నష్టపో తున్నారని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో సెమిస్టర్ పరీక్షలు నిర్వహించి పది రోజులకు ఫలితాలు ఇవ్వాలని, యూనివర్సిటీ పరిధిలో పెంచిన సెమిస్టర్, రీవాల్యుయేషన్ ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్య క్షుడు ఎం.సోమేశ్వరరావు, తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కమిటీ సభ్యులు ఎ.గణేష్, కె.రాహుల్, కె.విన యకుమార్, ఎస్.కె.అర్షద్, బి.రాజేష్, ఈ.రాజు, ఎం.హర్ష వర్ధన్, ఎం.వేణు, శిరీషా, వెంకటలక్ష్మి, నాగేంద్ర, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు బి.వెంకటేశ్వ రరావు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మైలవరం : అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మైలవరం మండలం చంద్రగూడెం గ్రామంలో రూ.25 లక్షల ఎంపీ నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రహదారుల నిర్మాణానికి కష్ణప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కష్ణప్రసాదు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి అభివద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన కొన సాగిస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో గతంలో ఎన్నడు లేనంతగా అభివద్ధి పనులు జరిగాయన్నారు. సర్పంచ్ బొలగాని శ్రీని వాసరావు, ఎఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారా యణరెడ్డి, ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడాలి : జెసి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడాలని సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సంయుక్త కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో జిల్లా పరిశ్రమలు,ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను అన్ని విధాల ప్రోత్సహించాలని సూచించారు.ఈ సమావేశంలో సింగిల్ డెస్క్ పాలసీ కింద వివిధ పరిశ్రమలు నెలకొల్పేందుకు 50 దరఖాస్తులు రాగా 38 ఆమోదిం చారు. నిబంధనల ప్రకారం సరిగా లేకపోవడంతో మిగిలిన 12 దరఖాస్తులను తిరస్కరించారు. ఏపీఐఐసీ స్థలాలు బదిలీ కోసం పెట్టుకున్న 12 దరఖాస్తులను కమిటీ ఆమోదించింది. ప్యాకేజ్డ్ తాగునీటి ప్లాంట్లను తనిఖీ చేయాలని ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అన్ని ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తున్నారా లేదా గమనించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణం కోసం అవసరమైన స్థలం కావాలని కోరుతూ ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపితే స్థలాలు గుర్తించి కేటాయిస్తామని అధికారులకు సూచించారు. వ్యవస్థాపక అభివద్ధి కార్యక్ర మం కింద పారిశ్రామికవేత్తలు తమ ప్రాజెక్టుల కోసం బ్యాంకు ద్వారా రుణాలు పొందేందుకు మండలాల వారిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఆర్. వెంకటరావు, ఎంఎస్ఎమ్ఈ డైరెక్టర్ జీ వరలక్ష్మి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సీతారాం, డిఐసి డిడి విజయ్ కుమార్ ఏపీఎస్ఎఫ్సి బి ఎం వెంకయ్య, కర్మాగారాల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ టి రాజు కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జోష్న ఎల్ డి ఎం జయవర్ధన్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, వాణిజ్య పన్నుల సహాయ కమిషనర్ వివి రావు వివిధ పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేసీ అపరాజిత సింగ్



కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

రంగన్నగూడెంలో ‘భవిష్యత్తుకు గ్యారంటీ’

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) : బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో బుధవారం మండల తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన “భవిష్యత్తుకు గ్యారెంటీ” ప్రచార కార్యక్రమాన్ని, ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ఇంటింటికి తిరుగుతూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు వడ్రాణం హరిబాబు నాయుడు పాల్గొని మాట్లాడారు. సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, రాష్ట్ర టిడిపి తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణి, రాష్ట్ర రైతు కార్య నిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్ పాల్గొన్నారు.

శివారు గ్రామాలకు తాగునీరందించాలి : సిపిఎం

ప్రజాశక్తి - మొవ్వ : అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో శివారు గ్రామాలకు సరిపడా తాగునీరు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు కోరారు. బుధవారం మొవ్వ మండలం నిడుమోలు ,అవిరిపూడి, పాలంకిపాడు ,చినముత్తేవి గ్రామాలలో పర్యటించిన ఆయన ప్రజాసమస్యలపై స్థానికులతో చర్చించారు. రక్షిత మంచినీరు అవసరాలకు సరిపడా సరఫరా కావడం లేదని దీంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు నీటికష్టాలను ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తాగునీరు అందించేందుకు పమిడిముక్కల మండలం ఐలూరు నుండి మొవ్వ మండలం నిడుమోలు శివారు వరకూ ఎత్తిపోతల పథకం కింద ఏర్పాటు పైప్లైన్ ద్వారా రక్షిత మంచినీటి సరఫరా విధానం నిర్వహణపై అధికారులు దష్టి సారించాలన్నారు.జూన్ నెల మూడో వారం గడిచినా ఎండల తీవ్రత తగ్గకపోవడంతో ప్రజల త్రాగునీటి అవసరాలను దష్టిలో ఉంచుకుని సరిపడా నీటి సరఫరా చేసేందుకు సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే చర్యలు తీసుకుని ప్రజల త్రాగునీటి కష్టాలను కడతేర్చాలని శీలం నారాయణరావు విజ్ఞప్తి చేశారు.

బసవయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు సోదరుడు బండే బసవయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం బసవయ్య సంస్మరణ కార్యక్రమంలో మాజీ ఉప సభాపతి మండలి బద్ధప్రసాద్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మాజీ జెడ్పిటిసి కొల్లూరు వెంకటేశ్వరరావు, స్థానిక పార్టీ నేతలు పాల్గొని నివాళులర్పించారు.

నీలాంబరం కుటుంబాన్ని పరామర్శించిన బుద్ధ ప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఎనిమిదో వార్డులో ఇటీవల మరణించిన పైడిపాముల నీలాంబరం కుటుంబ సభ్యులను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పరామర్శించారు. బుధవారం వారి కుటుంబ వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులు పైడిపాముల బాబురావు తదితరులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు నలకుర్తి వెంకటరావు అయితే పల్లి కష్ణారావు కైతే పల్లి బాబురావు నలకుర్తి చంద్రశేఖర్ కొల్లూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-ఉయ్యూరు : భార్య కాపురానికి రావడంలేదని మనస్థాపంతో భర్త ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం పెదఓగిరాల పరిధిలో జరిగింది. ఉయ్యూరు రూరల్ పోలీసుల వివరాల ప్రకారం పెదఓగిరాల కరకట్టపై నివసించే ఆముగోతుల విజయ్ కుమార్ (22) తాపీ పనిచేసుకుని జీవనంసాగిస్తున్నాడు. చినఓగిరాల కరకట్టకు చెందిన నవ్యను గతసంవత్సరం ఆగస్టులో వివాహం చేసుకున్నాడు. మద్యం సేవించే అల వాటు ఉన్న విజయ్‌కుమార్ కుటుంబ పోషణ సరిగా పట్టించుకోపోవడంతో భార్య భర్తల మధ్య మనస్పర్ధలు రాగా పదిరోజుల క్రితం నవ్య పుట్టింటికి వెళ్ళింది. దీంతో ఆదివారం రాత్రి మద్యం సేవించి అత్తగారి ఇంటికి వెళ్లి తన భార్యను పంపించ మని అడుగగా ఆషాడ మాసం అయిన తరువాత పంపుతామని సర్దిచెప్పి పంపించి వేశారు. దీంతో ఇంటికి తిరిగివచ్చి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

క్విజ్ పోటీల్లో ప్రధమ స్థానం

ప్రజాశక్తి-ఉయ్యూరు : మండల స్థాయి క్విజ్ పోటీల్లో ఆకునూరు ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థినిలు ప్రదమ స్థానం సాధించారు. ఉయ్యూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆర్థిక అక్షరాస్యత అనే అంశముపై ఆర్బీఐ నిర్వహించిన క్విజ్ పోటీల్లో పదవ తరగతి విద్యార్థినిలు మట్టా సుజ్ఞానజ్యోతిక, కోడూరు నందిని విశేష ప్రతిభ కనపరచి ప్రధమ స్థానం కైవసం చేసుకుని ప్రశంసాపత్రం, నగదుబహుమతి అందుకున్నారు. ఈనెల 28 న విజయవాడలో జరిగే జిల్లా స్థాయి క్విజ్ పోటీలకు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నక్కాస లోమి, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీ విద్యార్థినిలను అభినందించారు.

కౌలు రైతుల కార్డులపై అవగాహన సదస్సులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కార్యాలయాల వద్ద బుధవారం నుండి ఈనెల 24వ తేదీ వరకు కౌలు రైతుల కార్డులపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ ఎల్‌విఎస్ రామకష్ణ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 22వ తేదీ ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు మోదుమూడి గ్రామంలో, మధ్యాహ్నము రెండు గంటల నుండి 5 గంటల వరకు దక్షిణ చిరుగోలంక గ్రామంలో, 23వ తేదీ ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు వేకనూరు గ్రామంలో, మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు పాత ఎడ్ల లంక గ్రామంలో, 24వ తేదీ నా ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు అవనిగడ్డ గ్రామంలో ఈ కౌలు రైతు కార్డుల అవగాహన సదస్సులు జరుగుతాయని తాసిల్దార్ చెప్పారు

‘జగనన్న సురక్ష’ పై సమావేశం

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రజలకు ఎంతో ఉపయుక్తమైన జగనన్న సురక్ష పథకాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు కషి చేయాలని చల్లపల్లి మండల తహశీల్ధార్ కె. గోపాలకష్ణ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఈ కార్యకమ సన్నాహక సమావేశాన్ని చల్లపల్లి, లక్ష్మీపురం సచివాలయ విఆర్వోలు , కార్యదర్సులుతో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమ నిర్వాహణకు తాను, ఎండివో ఆధ్వర్యంలో రెండు టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 11రకముల సేవలు ప్రజలకు ఉచితంగా అందిస్తున్నామని, అర్హులందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇవోపీఆర్డీ అశోక్, చల్లపల్లి, లక్ష్మీపురం పంచాయతీ కార్యదర్సులు పాల్గొన్నారు .

గుట్టు చప్పుడు కాకుండా

చెరువు మట్టి లూటీ

- ఇటుక బటీల కోసం భారీగా తరలింపు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం వీరపనేని గూడెం గ్రామంలో నిండు కుండలా ఉన్న చెరువును ఎండగట్టారు. దీనితో చెరువు అంతా ఖాళీ అయి పోయింది.. దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు మట్టి మాఫియా జె.సి.బి మిషన్ల సహాయం తో మట్టిని తీసి ట్రాక్టర్ల ద్వారా గ్రామంలోని ఇటుక బట్టిలకు తరలిస్తున్నారు. ఇంత దందా కొనసాగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు..

గ్రామంలో నీటి సమస్య...

గ్రామంలో చెరువు నిండుకుండలా ఉన్నప్పుడు బావుల్లో బోర్లలో నీరు సంవద్ధిగా ఉన్నాయి. మట్టి కోసం చెరువు నీళ్ళు లేకుండా చేయడంతో భూ గర్భ జలాలు ఇంకి పోయి బోర్లలో బావుల్లో నీళ్ళు అడుగంటాయి.. దీనితో గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు..కొందరు రైతులు కౌలు కు తీసుకొని భూమి సేద్యం చేయకుండా వ్యవసాయేతర భూమి గా మార్చి కమర్షియల్ గా ఇటుక బట్టి లు పెట్టీ జోరుగా ఇటుక సామ్రాజ్యాన్ని నెలకొల్పారు..ఈ ఇటుక మాఫియా ఇటుకలను గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, ఆగిరిపల్లి మండలాలకు ఎగుమతి చేస్తూ లాభాలు గడిస్తున్నారు..

రోడ్ల పక్కనే బట్టీలు

గ్రామం లో ఇరుపక్కలా రహదారి వెంట ఇష్టం వచ్చినట్లు ఇటుక సామ్రాజ్యం ను ఏర్పాటు చేశారు. రోడ్డుకు ఇరుపక్కలా ఇటుక బట్టీలు ఏర్పాటు చేయడం తో బట్టీల నుండి వచ్చే బూడిద వచ్చి పోయే వాహన దారుల కండ్ల లో పడి ప్రమాదాలకు గురి అయ్యే పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ భూముల ను కమర్షియల్ గా గా ఇటుక బట్టీల వ్యాపారం బహిరంగంగా జరుగుతున్న అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయితీ సర్పంచ్ భర్త, మరియు కొంత మంది ఇటుక బట్టి యజమానులు కనుసన్నలలో నే ఇటుక వ్యాపారం జరుగుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రభుత్వ ఆదాయానికి గండి

ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి ప్రభుత్వం భూముల్లో ఉన్న మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఇంత తంతు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని నెలనెల సంబంధిత మైనర్ ఇరిగేషన్ అధికారులకు ముడుపులు అప్పజెప్పు తున్నరన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కొండపావులూరు, గోపవరపు గూడెం, మాదలవారిగూడెం, సూరంపల్లి ఏరియాలోని ఇటుక బట్టీలకు పెద్ద ఎత్తున మట్టి తరలిపోతోంది. గతంలో పోలవరం మట్టిని పెద్ద ఎత్తున నిలువ చేసుకొని ఇటుకల వ్యాపారం చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని జనాలు విమర్శిస్తున్నారు. పంచాయతీకి ఒక్క రూపాయి కూడా ఆదాయం కట్టడం లేదని సర్పంచులు చెప్తున్నారు. ఇప్పటికీ అయిన అధికారులు ఇటుక బట్టీలు ఏర్పాటు చేసిన కౌలు భూములను స్వాధీనం చేసుకోవాలని, చెరువు లో అక్రమ మట్టి తోల కాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

భారాలతో ప్రజల జేబులు ఖాళీ

కంచికచర్ల మండలంలో విత్తనాలు నాటుతున్న కూలీలు

కంచికచర్లలో భారీ వర్షం

ప్రజాశక్తి కంచికచర్ల: నైరుతి ఋతుపవనాల ప్రభావంతో బుధవారం సాయంత్రం కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో వాతావరణం చల్లబడినట్లైందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు ఎండ తీవ్రత, తీవ్ర ఉక్కపోతకు అల్లాడిన జనం రెండు రోజులూ కురుస్తున్న వర్షాలకు వాతావరణం చల్లబడటంతో ఉపశమనం పొందారు. ౦ండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులు తొలకరి పంటల సాగులో నిమగ్నమయ్యారు. ఇప్పటికే తొలకరి సీజన ఆలస్యం కావటంతో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికే, బుధవారం తెల్లారేసరికి రైతులు, కూలీలు పొలం బాట పట్టారు. తొలకరి పంటల సాగు కోసం పొలాలు సిద్ధం చేసుకున్న రైతులు బుధవారం పొలాల్లో విత్తనాలు కూడా నాటారు. ముఖ్యంగా కూలీలతో మెట్ట పొలాల్లో పత్తి విత్తనాలు నాటారు. సాయంత్రానికి వర్షం కురవటంతో భూమిలో నాటిన విత్తనాలు మొలకెత్తుతాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం సాయంత్రం భారీ వర్షం కురవటంతో గురువారం నుండి మెట్ట పొలాల్లో అన్ని రకాల పంటల విత్తనాలు నాటకానికి రైతులు సిద్ధమయ్యారు. పెసర, మినుము, మొక్కజొన్న, నువ్వు తదితర పంటల విత్తనాలు సాగుచేస్తున్నారు. వారం రోజుల్లో మెట్ట పొలాల్లో విత్తనాలు నాటటం పూర్తవుతుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

బస్‌పాస్‌ల జారీకి ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడలో బస్‌పాస్ జారీ చేయడానికి పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో ఎనిమిది కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రజారవాణా అధికారి యమ్ యేసుదానం తెలిపారు. ఎపిఎస్‌ఆర్‌టిసి కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. బస్‌పాస్‌ల కోసం పిఎన్‌బిఎస్‌లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఆటోనగర్, కంకిపాడు, ఇబ్రహీంపట్నం కౌంటర్లలో బస్‌పాస్‌లు రెన్యువల్ చేయబడతాయన్నారు.

'ఫిష్ ఆంధ్రా' అవుట్‌లెట్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైల్ ఔట్‌లెట్లను తెరిచి 'ఫిష్ ఆంధ్రా' బ్రాండ్‌ను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటోందని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. సీఫుడ్‌తో పాటు రైతులు పండించే నాణ్యమైన చేప ఉత్పత్తులు ఫిష్ ఆంధ్రా హబ్‌లు, ఔట్‌లెట్లు, కియోస్కలలో విక్రయానికి అందుబాటులో ఉంటాయని తెలిపారు. మత్స్యశాఖ మంజూరు చేసిన ఫిష్ ఆంధ్రా రిటైల్ అవుట్‌లెట్‌ను విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోబుధవారం మైలవరం ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఔట్‌లెట్, చేపల ఉత్పత్తులను, వాటి నాణ్యతను ఆయన పరిశీలించారు.

చంద్రగూడెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మైలవరం: అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మైలవరం మండలం చంద్రగూడెం గ్రామంలో రూ.25 లక్షల ఎంపి నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో గ్రామాల్లో గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొలగాని శ్రీనివాసరావు, ఎఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ ఇస్లావతు ప్రసన్నరాణి, మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గంగాధరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విజయవాడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోపుతున్న భారాలతో ప్రజల జేబులు ఖాళీ అవుతున్నాయని సిపిఎం నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో భారీ దోపిడీకి పాల్పడటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం చేపట్టిన పోరుబాటు బుధవారం విజయవాడలోని పలు ప్రాంతాల్లో నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ విద్యుత్ బిల్లులను పరిశీలిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. వీరులపాడులో ఎఇ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. విజయవాడలోని మధురానగర్, గౌతమ్ స్కూల్, దుర్గాపురం, గులాబీతోట, కొబ్బరితోట తదితర ప్రాంతాల్లో సిపిఎం పోరుబాట నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ ప్రభుత్వం హిందుజా పెట్టుకున్న పిటీషన్‌ను విద్యుత్ నియంత్రణా మండలి కొట్టేసిందన్నారు. అయినా సరే హిందుజా కంపెనీకి రూ.1200 కోట్లు ప్రభుత్వం అప్పనంగా అప్పజెప్పిందన్నారు. దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో చేస్తున్న దోపిడీ రూ.6 వేల కోట్లకు చేరిందన్నారు. స్మార్ట్‌మీటర్ల ఏర్పాటులోనూ భారీ అవినీతి జరుగుతుందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధర ప్రతినెలా పెరిగినట్లే ఇక నుంచి విద్యుత్ ఛార్జీలు కూడా పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఈ నెల 30వ తేదీన వామపక్షాలు రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద ధర్నాలు, నిరసనలు, వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు

విద్యుత్ 'పోరుబాట'లో సిపిఎం నేతలు

చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ పాల్గొని ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి బి.రమణారావు, నాయకులు కె.దుర్గారావు, ఆర్ కోటేశ్వరరావు, షకీలా, ఎస్‌కె జాన్‌బి, వై సుబ్బారావు, నాగేశ్వరరావు, టి.ప్రవీణ్, పి.కృష్ణమూర్తి, ఎం.బాబురావు, ఆర్.కోటేశ్వరరావు, బి.లక్ష్మణ, మురళి, శివ, ఆషా తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ భారాలు తగ్గించకుంటే మరో బషీర్ బాగ్ లాంటి ఉద్యమానికి సిద్ధం కావాల్సి వస్తోందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ హెచ్చరించారు. కృష్ణలంక 21వ డివిజన్‌లోని పార్టీ కార్యాలయం వద్ద ప్రారంభమైన పోరుబాట బియ్యకొట్ల బజార్, సత్యం హోటల్, ఫీడర్ రోడ్డు, కల్పన ప్రింటర్స్ రోడ్డు తదితర ప్రాంతాల్లో సాగింది. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ కార్పొరేట్లకు లాభాలు సమకూర్చడానికే రాష్ట్రంలో విద్యుత్ భారాలు మోపుతున్నారన్నారు. 2014లో వినియోగించుకున్న విద్యుత్‌కు ఇప్పుడు బిల్లులు వసూలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు పుప్పాల కష్ణ, నాయకులు కోరాడ రమణ, తమ్మిన చంద్రశేఖర్, నాయకులు గోపి, లక్ష్మణకుమార్, లక్ష్మీనారాయణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు. 24వ డివిజన్ కస్తూరిబాయ్‌పేట సర్కిల్‌లో

మధురానగర్‌లో...

సిపిఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి పెద్దఎత్తున నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నాయకులు వై.సుబ్బారావు, కాజా సరోజ, కాజా గురుమూర్తి, ఎం బాబూరావు, బి.లక్ష్మణ, ఆశ, షకిల, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వీరులపాడు: విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వీరులపాడులోని విద్యుత్ ఎఇ కార్యాలయం వద్ద బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు వట్టికొండ పార్థసారథి మాట్లాడుతూ పెరిగిన విద్యుత్ బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలను దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి, కోడూరు పిచ్చేశ్వరావు గడ్డం ప్రభాకర్, వట్టికొండ రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

కృష్ణలంకలో మాట్లాడుతున్న కాశీనాథ్

24వ డివిజన్‌లో...

వీరులపాడులో...

గొల్లమూడి పిహెచ్‌సిలో వైద్యసేవలు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం గొల్లమూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసేవలు పేద ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నాయని నందిగామ మండల గొల్లమూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా.టి.రవి, డా.వి.విజయకృష్ణ తెలిపారు. వర్షాకాలం ప్రారంభం అవుతున్న దృష్ట్యా అందరికి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. వర్షాలకు తడిసినప్పుడు తుమ్ములు, దగ్గులు, జ్వరాలు, వైరల్ జ్వరాలు, డెంగ్యూ, డయేరియా, విష జ్వరాలు, మలేరియా, ఫైలేరియా, కలరా తదితర వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా దోమకాటు వల్ల మలేరియా,ఫైలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు.ఈగలు ముసురుటం వల్ల కలరా వ్యాధి సోకుతుందన్నారు. మలేరియా వస్తే విపరీతమైన చలి జ్వరం,ఒళ్లు నొప్పులు, నీరసించిపోవటం, తల నొప్పి తదితర లక్షణాలు ఉంటాయన్నారు. డెంగ్యూ వ్యాధి సోకి అదిక జ్వరం, రక్త కణాలు పడిపోవటం జరుగుతుందన్నారు. కలరా వస్తే నీళ్ల విరోచనాలు, వాంతులు, బిపి తగ్గటం, చర్మం పొడిబారి పోవటం జరుగుతుందన్నారు. వర్షాకాలంలో తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డ్రైయినేజిలు పారుదల ఉండే విధంగా నీరు నిల్వ లేకుండా చేసుకోవాలన్నారు. శానిటేషన్ చేయించాలన్నారు. కుళ్లిన కొబ్బరి బొండాలు తీసివేయాలన్నారు. టైర్లు లో నీళ్లు, గాబుల్లో నీళ్ల ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. దోమలు లార్వాలు పెరగకుండా మలాథియాన్ స్ప్రే చేయించాలన్నారు. దోమలు కుట్టకుండా గాలి వెలుతురు ఉండే విధంగా ఉంచుకోవాలన్నారు. ఫ్యాన్లు తిరిగేవిధంగా చేసుకోవాలన్నారు.దోమ తెరలు వాడాలన్నారు. దోమలు నివారణాకు గుడ్‌డే, గుడ్ నైట్ తదితర వాటిని ఉపయోగించుకోవాలన్నారు.

డాక్టర్ టి.రవి

డాక్టర్ వి.విజయకృష్ణ

అంటు వ్యాధులు, జ్వరాలు రాకుండా ఉండేందుకు ప్రతి రోజు కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. చల్లబడిన ఆహారాలు తీసుకోకుండా వేడిపదార్థాలు తీసుకోవలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తి గత పరిశుభ్రత పాటిస్తే ఆనారోగ్యాన్ని జయించవచ్చునని తెలిపారు. శుభ్రత,పరిశుభ్రత పాటిస్తే ఏలాంటి రోగాలు దరిచేరవు అన్నారు. తమ గొల్లమూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు,సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని, ఇద్దరు వైద్య అధికారులు, ఇద్దరు స్టాపునర్సులు, ఒక ఎఫ్‌ఎన్‌ఓ, ఫార్మాసిస్టు ఒకరు, ఎల్‌టి ఒకరు, ముగ్గురు సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, హెల్త్ అసిస్టెంట్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పలుగ్రామాల్లో నిత్యం వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడలోని శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీలోని ఒక గృహంలో భారీగా అక్రమంగా దాచి ఉంచిన మద్యం సీసాలను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా ఎస్‌ఇబి అదనపు ఎస్‌పి కెవి రామకృష్ణ బుధవారం విలేకరులకు వివరాలు తెలిపారు. జొన్నలగడ్డ లీలకుమార్ ఇంటిపై దాడి చేసి నిందితుడిని అరెస్ట్ చేశామన్నారు. అతని వద్ద హర్యానా నుంచి కొనుగోలు చేసి తీసుకొచ్చిన వివిధ రకాల బ్రాండ్‌లకు చెందిన 728 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ దాడుల్లో ఈస్ట్ ఎస్‌ఇబి స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్ నిక్సన్, డిఎస్‌ఇఒ టీమ్‌కు చెందిన ఎస్‌ఐ కె నాగేశ్వరరావు, ఆర్‌ఎస్‌ఐ భరత్‌నాయుడు, రవిప్రసాద్ పాల్గొన్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-వన్‌టౌన్: గుణదల వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో ఒకరు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చిట్టినగర్ టైలర్‌పేటకు చెందిన చెన్న నరసింహమూర్తి (41) విఎంసిలో వాటర్ సప్లై విభాగంలో పని చేస్తున్నాడు. మంగళవారం రాత్రి 9.20 గంటలకు విధులు ముగించుకుని తన యాక్టివా బండిపై ఇంటికి వెళుతున్నాడు. గుణదల పోలీస్ స్టేషన్ సమీపంలోకి వచ్చే సరికి బండి స్కిడ్ అయ్యి కింద పడటంతో తలకు బలమైన గాయమైంది. అక్కడే ఉన్న గుణదల పోలీసులు స్పందించి జిజిహెచ్‌కు తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. భార్య లక్ష్మీభార్గవి ఫిర్యాదు మేరకు గుణదల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల కమిషన్ తీరు బాగాలేదు

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో వైఎస్ జగన్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ఎన్నికల కమిషన్ విలువులను కూడా మంట గలిపారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర విమర్శించారు. బందరు

మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా ఓటేసే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఎన్నికల కమిషన్ పూర్తిగా వైసీపీ రంగు పులుముకుందని ఆరోపించారు. మచిలీపట్నంలో ఓట్ల అవకతవకలకపై ఫిర్యాదు చేస్తే ఒక్క అధికారి కూడా స్పందించిన పాపాన పోలేదన్నారు. మేము చేసిన ఫిర్యాదుల్ని ఏ విధంగా రిజెక్ట్ చేయాలని చూస్తున్నారు తప్ప ఎన్నికల సంఘం వారు పాటించాల్సిన రూల్స్ లో ఒక్క రూలైన శ్రావ్యంగా పాటించి ఉంటే ఈరోజు రాష్ట్రంలో ఈ పరిస్థితులు ఉండేవి కాదన్నారు. ఒక్కొక్క బూతులో దాదాపు 100 నుంచి 200 ఓట్ల అవకత వకలు జరిగాయన్నారు. రాబోవు కాలంలో కూడా ఇదే పంథాను అనుసరించి మళ్లీ అధికారంలోకి రావాలని విశ్వ ప్రయత్నం చేస్తోందన్నారు. దానికి అనుగుణంగానే వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి తెలుగుదేశం పార్టీకి పడే ఓట్లను గుర్తించి ఆ కుటుంబంలోని ఓట్లను బూతులు మార్చడం, ఆ ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి తీసేయడం, వేరే ప్రాంతంలోని ఓట్లు తెచ్చి ఈ ప్రాంతంలో వేయడమో ఇలాంటి అవకతవకలకు పాల్పడుతున్నారన్నారు. వైసిపి క్షుద్ర రాజకీయాలు చేస్తూ అధికారంలోకి రావాలని చూస్తోందన్నారు. దీనికి పూర్తిగా ఎన్నికల కమిషన్ సహకరిస్తోందన్నారు. ఇదే జరిగితే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మంట కలిసిపోతుందన్నారు. వాలంటీర్ వ్యవస్థను పెట్టుకొని అక్రమాలకు పాల్పడుతోందన్నారు. రాష్ట్రం గంజాయి మత్తులో ఊగిసలాడుతోందన్నారు. హత్యలు,అత్యాచారాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మోటమర్రి బాబా ప్రసాద్, ఇలియాస్ పాషా , పిప్పళ్లకు కాంతారావు, మరకాని పరబ్రహ్మం, కార్పొరేటర్లు సమతా కీర్తి,దేవరపల్లి అనిత, గుమ్మడి విద్యాసాగర్, లంకిశెట్టి నీరజ, న్యాయవాదులు లంకె వెంకటేశ్వరరావు, మాదివాడ నరసింహారావు, పుప్పాల ప్రసాద్, అందేపల్లి నిరంజన్, చలపతి రాజేష్, ఎం.సత్య నారాయణ, పుప్పాల వెంకట్రావు, సుబ్రహ్మణ్యేశ్వరరావు, కరెడ్ల సుశీల, మెట్టు సూరి పాల్గొన్నారు.

కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం

పెనమలూరు : వైఎస్ఆర్ తాడిగడప మున్సిపల్ కార్మికుల సమస్యల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్

పోరంకిలో మాట్లాడుతున్న బూర సుబ్రహ్మణ్యం

యూనియన్ జిల్లా కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. పోరంకిలో కార్మికులు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బూర సుబ్రహ్మణ్యం మే 17న యూనియన్ నాయకులు కమిషనర్‌ను కలిసి పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అర్జీ రూపంలో అందజేశామన్నారు. 15 రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పి నెల రోజులు దాటుతున్నా పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు వెంటనే కమిషనర్ స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలనీ లేనిపక్షంలో కార్మికుల జులై నెలలో సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. మిగతా సంఘాలను కూడా కలుపుకుని ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ త్రిమూర్తులు, సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఎస్‌కె మస్తాన్‌వలి, ఉపాధ్యక్షులు. యలమల సరళ, తాడిగడప మున్సిపాలిటీ యూనియన్ అధ్యక్షురాలు మధిర ఏడుకొండలు, కార్యదర్శి. చొప్పవరపు రత్న కరుణ, కోశాధికారి, సిఐటియు నాయకులు తాటిపర్తి వెంకటరెడ్డి, దుర్గారావు, డేవిడ్ రాజ్, రెడ్డి, బుజ్జులు, ఇందిరా కుమారి, తాడిగడప, కానూరు, పోరంకి, యనమలకుదురు చెందిన మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

సిసిఆర్‌సి కార్డులతో ఎంతో మేలు

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ అధికారి ఎం.శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం వ్యవసాయ

కార్డులను అందజేస్తున్న ఎఇఒ సురేష్ తదితరులు

హక్కుదారు పత్రం (సి సి ఆర్ సి)పై రైతులు, కౌలు రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంట సాగుదారు హక్కు పత్రం 11 నెలల కాలపరిమితి ఉంటుందన్నారు. పంట నమోదు, నష్ట పరిహారం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కౌలు రైతులు రైతు భరోసా పొందొచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ సురేష్, వీఆర్వో వెంకటేశ్వరరావు,వి ఎ ఎ మరియాంబి, ఎంపీటీసీ తిమ్మన నాంచారయ్య, రైతులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ వైద్య సేవలే లక్ష్యం

కపిలేశ్వరపురం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ మమత

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలు, ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించటమే లక్ష్యంగా నిరంతరం కృషిచేస్తున్నామని కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మమత చెప్పారు. ఆమె ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అమలు చేస్తున్న వైద్య, ఆరోగ్య స్కీముల ద్వారా ప్రజలకు వివిధ రూపాల్లో వైద్య సేవలు అందుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరికీ పూర్తిస్థాయిలో వైద్యసేవలు పారదర్శకంగా అందించటమే కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. తద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే డాక్టర్లు, సిబ్బంది తమ పరిధిలోని గ్రామాలకు వెళ్లి రోగులకు ఇంటి వద్దనే వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా ఆయా గ్రామస్తులకు వైద్య సేవలు అందుతున్నాయని చెప్పారు. మంటాడ, తాడంకి, కపిలేశ్వరపురం, గోపాలపాలెం, మద్రివాడ గ్రామాల్లో వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు రక్తహీనత రాకుండా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతినెలా తొమ్మిదో తేదీన ప్రధానమంత్రి మాతత్వ యోజన పథకం కింద వైద్య పరీక్షలు చేస్తున్నామన్నారు. గర్భిణీ స్త్రీలకు అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. పరీక్షలు కూడా చేస్తున్నామని తెలిపారు.

రీ సర్వేతో భూములకు శాశ్వత రక్షణ

పమిడిముక్కల తహాశీల్దార్ రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి-పమిడిముక్కల

జగనన్న శాశ్వత భూహక్కు-భూ రక్షణ పథకం ద్వారా రైతులంతా తన పొలాలను రీ సర్వే చేయించుకొని శాశ్వతంగా భూ హక్కు కార్డు పొందాలని పమిడిముక్కల తహాశీల్దార్ బి.రాజ్యలక్ష్మి

మాట్లాడుతున్న పమిడిముక్కల తహాశీల్దార్ బి.రాజ్యలక్ష్మి

కోరారు. పమిడిముక్కల మండలంలోని ఫత్తేలంకలోని సచివాలయంలో గ్రామ సర్పంచి హృదయతుల్లా అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న శాశ్వత భూహక్కు-భూ రక్షణ పథకం ద్వారా భూ యజమానులు తమ పొలాలు, స్థలాలను రీసర్వే చేయించుకోవటం ద్వారా హక్కు పత్రాలను నూతనంగా పొందొచ్చునన్నారు. తద్వారా వాటికి శాశ్వతమైన రక్షణఉంటుందన్నారు. భూ సర్వే ద్వారా భూ యజమానులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రీ సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. తద్వారా భూములన్న వారికి భవిష్యత్తులో ఎలాంటి భూ తగాదాలు లేకుండా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ మణికుమార్, ఆర్ ఐ కొడాలి ఏసుపాదం, విఆర్ఒ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉప్పాల రాంప్రసాద్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-గుడివాడ

బీసీ సంఘ అధ్వర్యంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఉప్పాల రాంప్రసాద్ సంస్కరణ కార్యక్రమాన్ని స్థానిక ముగ్గు బజార్ సమీపంలోని మహాత్మా జ్యోతిరావు, సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద నిర్వహించారు. ఉప్పాల రాంప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులకొల్లు నాగమల్లేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షుడు దారం నరసింహారావు, నాయకులు గులిపల్లి ప్రభాకరరావు, వడ్డే గోవర్ధనరావు, జోగా సూర్యప్రకాష్‌రావు, పుల్లేటికుర్తి వినయ్‌కుమార్, షేక్ సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పాల రాంప్రసాద్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

వైఎస్ఆర్ పశు బీమాతో ఎంతో ప్రయోజనం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

పశు పోషణపై ఆధారపడిన పశు పోషకులకు వైఎస్ఆర్ పశు బీమా పథకం ఎంతగానో ప్రయోజనం ఉంటుందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎంఎస్ఎ దివాకర్ అన్నారు. స్థానిక

మాట్లాడుతున్న జిల్లా పశు సంవర్ధకశాఖాధికారి దివాకర్

ఉపసంచాలకుల పశుసంవర్ధక శాఖ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మేలు జాతి పశువులు, నాటు పశు వులు, గొర్రెలు, మేకలు, పందులకు సైతం నిర్ణీత మొత్తాన్ని చెల్లించి బీమా సదుపాయాన్ని పొందొచ్చునని వివరించారు. వరదలు, తుఫాన్లు, పిడుగుపాటు, పాముకాటు, అడవి జంతువుల దాడి, అగ్ని ప్రమాదం, రోడ్డు రైలు ప్రమాదం, జబ్బు చేసి చని పోవడం తదితర సందర్భాలలో ఈ బీమా వర్తిస్తుందని తెలిపారు. బీమా చేయించుకుంటే ఆయా రకాన్ని బట్టి రూ.15 వేలు నుంచి రూ.30 వేల వరకు గొర్రెలు, మేకలు, పందులకు ఒక్కొక్క దానికి రూ.6000 వరకు పరిహారాన్ని పొందొచ్చునని వివరించారు. ప్రీమియం చెల్లించిన 24 గంటల తర్వాత ఈ పథకం వర్తిస్తుందని, 21 రోజుల తర్వాత భీమా సొమ్ము వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసంచారకులు డాక్టర్ ఎం.జగన్నాధ రావు, సహాయ సంచాలకులు పశువైద్యాధికారులు, పారా సిబ్బంది, పశు వైద్య సహాయకులు, గోపాల మిత్రలు, నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ డెవలప్మెంట్ ఆఫీసర్ అనిల్ కుమార్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణారావు పాల్గొన్నారు.

యోగా దినోత్సవంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రాధా రమణ శ్రీ

ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యాన యోగా దినోత్సవం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : విజయవాడలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యాన బుధవారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రాధా రమణ శ్రీ ఆధ్వర్యాన ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు యోగాసరాలు వేశారు. అనంతరం యోగా ప్రాధాన్యతను ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా ప్రోగ్రాం ఆఫీసర్ కె.పద్మావతి, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ వై.వరలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ బి.పద్మ, అధ్యాపకులు పి.విజయ, అధ్యాపక బృందం, 100 మందికిపైగా ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు, 40 మంది ఎంఎల్‌హెచ్‌పిఎస్‌లు, నోడల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యాన క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విద్యార్థులలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపునకు మండల స్థాయిలోని పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించినట్లు లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ ప్రియాంక తెలిపారు. ఆర్‌బిఐ ఆదేశాలలో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యాన బుధవారం జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 26 మంది విద్యార్థులకు పటమటలంకలోని కెఎస్ఆర్ జడ్పి బాలికల హైస్కూల్‌లో క్విజ్ పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ పోటీల్లో జెడియంయంసి హైస్కూల్ విద్యార్థులు మొదటి స్థానం, కెఎస్ఆర్‌జడ్పి బాలికల హైస్కూల్ విద్యార్థులు రెండవ స్థానం, డిఎస్ఎంసి హైస్కూల్ విద్యార్థులు మూడో స్థానంలో నిలిచారన్నారు. ఈనెల 28న జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుబిఐ రింగ్‌రోడ్డు బ్రాంచ్ మేనేజర్ కె.రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

పాన్ ఇండియా అవార్డుల ప్రదానోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఆజాదీ కా అమత్ మహోత్సవ్, అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషనల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టిపిసి) క్షత్రియ ఐక్యవేదిక, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా జూలై 4న పాన్ ఇండియా అవార్డు ప్రదానోత్సవం నిర్వహించనున్న సందర్భంగా బుధవారం నగరంలోని కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. ఎఫ్‌టిపిసి అధ్యక్షులు జంగా చైతన్య, హెల్త్ ఎన్ వెల్త్ పౌండేషన్ నిర్వహకులు డా. చికపాటి రామచంద్ పాల్గొన్నారు.

యోగా దినోత్సవంలో డ్వామా పీడీ జె.సునీత తదితరులు

యోగా ఆరోగ్యదాయకం : డ్వామా పీడీ జె.సునీత

విజయవాడ రూరల్

ఏ వయస్సులో ఉన్న వారైనా యోగా చేస్తే ఆరోగ్యంగా ఉంటారని జిల్లా నీటి నిర్వహణ సంస్థ (డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) జె సునీత అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు డ్వామా ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ మండలం నున్నలో బుధవారం నిర్వహించారు. ఉపాధి కార్మికులతో ఆయుష్ యోగా ఇన్‌స్ట్రక్టర్ ఎం రజనీకుమారి ఆసనాలు వేయించారు. రోలార్ ప్రక్రియతో బ్యాక్ పెయిన్‌ను ఏవిధంగా నివారించవచ్చో యోగాచార్య పోలారెడ్డి నాగిరెడ్డి ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ కార్యక్రమంలో నున్న పంచాయతీ కార్యదర్శి జిటివి రమణ, డ్వామా ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికలకు వీడ్కోలు

ప్రజాశక్తి - గన్నవరం

గన్నవరం విమానాశ్రయం నుంచి 150 మంది హజ్ యాత్రికులు బుధవారం రాత్రి ప్రత్యేక విమానంలో మక్కాకు బయలుదేరి వెళ్లారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా వారికి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమానికి ప్రభుత్వం చేయూత అందించడం విశేషమన్నారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రైతులు ఆనందంగా ఉండాలని కోరుతూ మక్కాలో ప్రత్యేక ప్రార్థనలు చేయాలని యాత్రికులకు సూచించారు. రాష్ట్రం నుండి మొత్తం 1790 మంది హజ్ యాత్రకు వెళ్లినట్లు తెలిపారు. రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ బద్వేల్ షెక్ గౌసల్ ఆజమ్, రాష్ట్ర మైనారిటిస్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.ఇక్బాల్ అహమ్మద్ ఖాన్, కమిషన్ సభ్యులు సయ్యద్ హిదయతుల్లా, షెక్ సైపుల్లా, జితెందర్ జీత్ సింగ్, రాష్ట్ర మైనారిటిస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షెక్ అసిఫ్ అలీ, రాష్ట్ర మినరల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ షమీమ్ అస్లం, ఎంఎల్ఎ మహమ్మద్ రుహుల్లా, హజ్ కమిటి సిఈఓ ఎల్.అబ్దుల్ ఖాదిర్ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా జిల్లా సెక్టోరల్, అసిస్టెంట్ సెక్టోరల్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ

తమ కార్యాలయంలో ఐదేళ్లు సర్వీస్ పూర్తి చేసిన ఉపాధ్యాయుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సమగ్ర శిక్షా జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న సెక్టోరల్ అధికారి అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏయంవో) పోస్ట్‌నకు గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు లేదా డైట్ లెక్చరర్లు అర్హులని తెలిపారు. అలాగే అసిస్టెంట్ సెక్టోరల్ అధికారి అసిస్టెంట్ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ (అసిస్టేట్ సియంవో) పోస్ట్‌నకు స్కూల్ అసిస్టెంట్లు అర్హులుగా పేర్కొన్నారు. ఆసక్తి గల ఉపాధ్యాయులు పూర్తి చేసిన దరఖాస్తుతోపాటు అకాడమిక్, ప్రొఫెషనల్ క్వాలిఫికేషన్ మార్కుల జాబితాను ఈనెల 26వ తేదీ సాయంత్రం 5 గంటలతోపు విజయవాడలోని ఎం.కె బేగ్ మునిసిపల్ హైస్కూల్‌లో గల సమగ్ర శిక్షా కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు.

నిర్ణీత వ్యవధిలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణం పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

విగ్రహం నిర్మిస్తున్నామన్నారు. దేశ చరిత్రలోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఇంతభారీగా ప్రతిష్టించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రయత్నాన్ని రాష్ట్రంలోని దళితులందరూ అభినందిస్తున్నా రన్నారు. రాష్ట్రంలో దళితులందరికీ దక్కిన గౌరవం అన్నారు. ఈ ప్రాంతంలో రూ.400 కోట్ల ఖర్చుతో విగ్రహ ప్రతిష్ట మాత్రమే కాకుండా అంబేద్కర్ జీవిత చరిత్ర మ్యూజియం, ఆయన జీవిత కాలంలో కొన్ని వస్తువులతో ప్రదర్శనశాల కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయలక్ష్మి, ఆ శాఖ డైరెక్టర్ పి విజయ కష్ణన్, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కాలే పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

పనులను పర్యవేక్షించిన విఎంసి కమిషనర్ దినకర్

విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన పనులను పర్యవేక్షించారు. విగ్రహానికి సంబంధించిన డిజైన్లలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కార్మికుల భద్రతకు సంబంధించి అన్ని చర్యలూ తీసుకుంటున్నారు.

పనులను పర్యవేక్షిస్తున్న విఎంసి కమిషనర్ దినకర్

గోవధ నిషేధంపై పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : నరంలోని కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గోవధ నిషేద చట్టం అమలుపై అవగాహన కల్పించే పోస్టర్లను జిల్లా కలెక్టర్, యస్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి సంపత్ కుమార్ విడుదల చేశారు. డిఆర్‌వో కె.మోహన్‌కుమార్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. కె.విద్యాసాగర్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవ 4వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో, విజయవాడ
ఓ.యస్.నెం. 1110/2021

బిట్వీన్
తోట రాము .... వాది
మరియు
బేతపూడి దివ్య .... ప్రతివాది
టు
ప్రతివాది :
బేతపూడి దివ్య, తండ్రి : వేణుకుమార్, హిందువు, వయస్సు 37 సం॥లు, ప్రభుత్వ ఉద్యోగి, ప్లాట్ నెం. 236, ఎన్.జి.ఓ.'ఎ' కాలనీ, కండ్రిక, విజయవాడ-520015.

పై నెంబరు దావా నందు వాది మిమ్ములను ప్రతివాదిగా చూపుచూ ప్రామిసరీ నోటు బాకీ తాలూకు సొమ్మును రాబట్టుకొను నిమిత్తం పై కోర్టు నందు దావా దాఖలు చేసియున్నారు. అయితే సదరు దావా నందు మీ హాజరు నిమిత్తం మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టువారి ఆదేశముల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఇవ్వడం జరిగినది. కావున మీరు ది. 13-7-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ, మీ అడ్వకేటుగారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేసు కొనవలసియున్నది. లేనిచో మీ పరోక్షమున పై దావాను తీర్మానం చేయబడునని యిందుమూలము గా తెలియజేయడమైనది.

వాయిదాతేది: 13-7-2023
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

ఎం.వి.వి.సత్యనారాయణ,
న్యాయవాది,
రామరాజ్యనగర్, కబేళా సెంటర్,
విజయవాడ - 520012.
సెల్ : 98486 07475

THE HON□BLE SPECIAL OFFICER, A.P. (A.A.) TENANCY TRIBUNAL CUM THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT GUDIVADA, KRISHNA DISTRICT.
I.A. NO. 395/2017
IN
I.A. NO. 588/2016
IN
A.T.C. NO. 5/2015

Between :
Sunkara Sita Maha Lakshmi ... Petitioner
And
Borra Koteswara Rao & Others
... Respondents

1) Borra Sambasiva Rao, S/o late Kotaiah, R/o Nagabhushanapuram, Polukonda Panchayat, Nandivada Mandal, Krishna District - **Respondent No.3.**
2) Borra Vijaya Shankar @ Sankar Rao, Resident of Sambasiva Rao, R/o Nagabhushanapuram, Polukonda Panchayat, Nandivada Mandal, Krishna District **- Respondent No.4**
3) Borra Srinivasa Rao, S/o Narasimha Rao, R/o Nagabhushanapuram, Polukonda Panchayat, Nandivada Mandal, Krishna District **- Respondent No.5**
4) S.Benerjee R/o Nagabhushanapuram, Polukonda Panchayat, Nandivada Mandal, Krishna District **- Respondent No.7**
5) V.Vijaya Lakshmi, D/o Chalapathi Rao, R/o Nagabhushanapuram, Polukonda Panchayat, Nandivada Mandal, Krishna District **- Respondent No.8**
6) B.Ram Prasad, S/o Koteswara Rao, R/o Nagabhushanapuram, Polukonda Panchayat, Nandivada Mandal, Krishna District **- Respondent No.9**
7) S.Susmitha R/o Nagabhushanapuram, Polukonda Panchayat, Nandivada Mandal, Krishna District **- Respondent No.10**

The Petitioner has filed petition in the above matter. The above mentioned Respondents Nos 3 to 5 and 7 to 10, have to appear before the Hon□ble Special Officer, A.P. (A.A.) Tenancy Tribunal cum the Principal Junior Civil Judge at Gudivada. Krishna District on 23-6-2023 at 10-30 A.M. either in person or through an Advocate and file your objections. If they fail to do so, the matter will be decided exparte.
Dt. 20-6-2023
Gudivada

Jonnalagadda Balakrishna Sastry,
Advocate for Petitioner,
Gudivada.
Cell : 7893050666

ప్రకటన

నా క్లయింటున్నూ, కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి, పటమట బజారు, డోర్ నెం. 4-215రు కాపురస్తులు కారెంపూడి సాంబశివరావు గారి కుమారుడు కారెంపూడి శ్రీను కుమార్ అను నేను వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియ జేయునది ఏమనగా...

నా క్లయింటుకు చెందిన స్థిరాస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు అనగా శ్రీ ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం. 1809/1995ను మరియు ఇతర కాగితములను ఒక కవర్ నందు పెట్టుకొని ది. 30-5-2023వ తేదీన తన మోటార్‌సైకిల్‌పై భవానీపురంలోని బ్యాంకుకు తన ఇంటి నుండి బయలుదేరి వెళ్ళుచుండగా మార్గమధ్యంలో జిరాక్స్ తీయించుకొను నిమిత్తం చూసుకొనగా తనతోపాటు తీసుకొచ్చిన కవర్ మరియు అందులోని ఒరిజినల్ దస్తావేజు, ఇతర కాగితములు కనబడి యుండలేదు. వెంటనే సదరు ఒరిజినల్ దస్తావేజు మరియు ఇతర కాగితములు వుంచి కవర్ గురించి చుట్టుపక్కల వెతికిననూ, విచారించిననూ సదరు దస్తావేజు దొరికి యుండలేదు. కావున పై తెలిపిన ఒరిజినల్ దస్తావేజు మరియు ఇతర కాగితములు వుంచిన కవర్ ఎవరికైననూ దొరికిన యెడల, ఈ దిగువ తెలిపిన అడ్రస్‌కు స్వయంగా గానీ, రిజిష్టరు పోస్టు ద్వారా గానీ అందజేయగలరు. అట్లుగాక సదరు దస్తావేజు దొరికిన వ్యక్తి ఎవ్వరైననూ, వాటిని ఉపయోగించి ఎట్టి లావాదేవీలు జరిపిననూ అవి నా క్లయింటును బైండు చేయజాలవని మరియు అట్టివారిపై నా క్లయింటు చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని ఇందుమూలము గా యావన్మందికి తెలియేయడమైనది.

ఎం.వి.వి.సత్యనారాయణ,
న్యాయవాది,
రామరాజ్యనగర్, కబేళా సెంటర్,
విజయవాడ **విజయవాడ - 520012.**
తేది: 21-6-2023 **సెల్ : 98486 07475**

దావా నోటీసు.
మహారాజశ్రీ తెనాలి 1 వ అదనపు జూనియర్ సివిల్ జడ్జికోర్టులో
O.S.290/2022.

వాది: కూనంనేని చౌదరి.
VS
ప్రతివాది: చందర్లపాటి సత్య వీరాంజనేయ చిరంజీవి.
To
శ్రీ చందర్లపాటి సత్య వీరాంజనేయ చిరంజీవి.
S/o నాగేశ్వరరావు Employee in Porus Lab Limited, Akkireddigudem Village,Musunuru mandal,Nuziveed JCJ court. krisha district.

వాది తనకు రావలసిన ప్రామిశరినోటు బాకీ రాబట్టూకొనుటకు వడ్డీతో సహా అయిన మొత్తం రూ 2,37,352-00 లుకు మీపై దావా చేసి డిక్రీ పాస్ చేయించవలసినదిగా కోరుచూ దావా చేయగా మీకు నోటీసు నిమిత్తము ది 30-06-2023 తేదీకి వాయిదా వేసిఉన్నారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10-30 నిముషాల తర్వాత కోర్టులో పిలిచినప్పుడు మీ స్వయముగా గానీ లేక మీ తరపు అడ్వకేట్ గారి ద్వారాగాని హాజరై మీ తరపు ఆక్షేపణలు తెలుపుకో వలేను. లేని ఎడల మీ పరొక్షమందు తీర్మానము చేయ బడునని ఇందుమూలముగా తెలియపరచటమైనది.

ఇట్లు
కోగంటి శివశంకర రావు
31-05-2023. **వాది తరపు అడ్వకేటు.**
తెనాలి.

IN THE COURT OF THE HON□BLE IInd ADDL SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
IANo.232/2021 in IA.No.19/2019
in
IP.No.56/2011

Between
Dhulipala Vijaya Lakshmi
...Petitioner/3rd Party
and
D.Satyanarayana Murthy & Others
...Respondents

ప్రతివాది(3): Subrahmani Palani Swamy S/o. V.M.Subrahmani, D.No.24-28/7-10, Beside Vijaya Nursing Training School, Rokallapalem, Vijayawada.

పై నెంబరు పిటీషనులో 3వ ప్రతివాది అయిన మీకు మీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ది.07-07-2023 కు వాయిదా వేసినారు. సదరు తేదీన ఉదయం గం॥10-30ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది:07-07-2023
ది.22-06-2023

ఇట్లు
U.R.P.Srinivas,
న్యాయవాది, విజయవాడ.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

ప్రజాశక్తి-యంత్రాంగం

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జిల్లావ్యాప్తంగా పలుచోట్ల జరిగాయి. పెనమలూరు : స్థానిక ధనేకుల ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విజయవాడ ఇషా ఫౌండేషన్ సౌజన్యంతో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఎల్.లలిత ప్రియాంక, వంశీమోహన్ యోగా గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ రవి కడియాల మాట్లాడారు. కళాశాల చైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్, డైరెక్టర్ డికెఆర్కె రవిప్రసాద్, కార్యదర్శి ధనేకుల భవానీ ప్రసాద్, డిప్లమో ఇన్‌ఛార్జి డి.హేమ, రావి సురేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గోగం రాజు, డిప్లమో విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. **ఉయ్యూరు :** సివిల్ కోర్ట్ ఆవరణలో జడ్జి కె. శ్రీహరి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పల్లి అశోక్ కుమార్ మాట్లాడారు. ప్రెసిడెంట్ కాగిత గోపీచంద్, న్యాయవాదులు మాదాల ప్రసాద్, సూర్యనారాయణ, శ్రీకష్ణ, శ్రీకాంత్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్ :** కష్ణా విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రసాయన శాస్త్ర ఎన్. ఎస్. ఎస్ విద్యార్థులు అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి రామ శేఖర్ రెడ్డి సందేశం ఇచ్చారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు జి. రవి,కె. సీతాలు, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. **గన్నవరం :** ఎన్‌టిటిఎఫ్‌లో విజయవాడకు చెందిన శివ సిద్ధి కుండలిని యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ మహీధర్, మేజర్ పద్మజ, శ్రీనివాస్‌తోపాటుగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 10వ బెటాలియన్ ఎన్ డి ఆర్ ఎఫ్ కొండపావులూరు గ్రామంలో కమాండెంట్ జాహిద్ ఖాన్ నాయకత్వంలో ఆజాదీ కా అమత్ మహోత్సవంలో భాగంగా యోగా డేను నిర్వహించారు. అధికారులు, ఎస్ఒఎస్, జవాన్లు పాల్గొన్నారు. హెరిటేజ్ మరియు ఐకానిక్ సైట్‌లలో గొప్ప ఉత్సాహంతో యోగా దినోత్సవం. కేంద్ర బెటాలియన్ అధికారులు, ఎస్ఒఎస్, జవాన్లు, సహా రక్షకులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు :** స్థానిక ఎస్ ఇ ఆర్ ఎం హైస్కూల్ ఆవరణలో గుడ్లవల్లేరు లయన్స్ ఆధ్వర్యంలో యోగా గురువు చిన్నరాయుడుకు ఘనంగా సన్మానించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. లయన్ వైపిసిప్రసాద్, ఎ ఫణిగోపాల్, వి. సుబ్బారావు, లక్ష్మణరావు, వెంకట్రావు, రవికుమార్, రామకృష్ణ పాల్గొన్నారు. జెడ్ పి బాలుర ఉన్నత పాటశాల క్రీడా ప్రాంగణంలో గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది. అధ్యక్షులు డాక్టర్ చిప్పాడ చంద్రశేఖరరావు మాట్లాడారు. వ్యాయామ ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, నిర్వాహకులు నాగబాబు, వాకర్స్ మిత్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.అవనిగడ్డ : సబ్ కోర్ట్ ప్రాంగణంలో మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జ్ కె విజయ కళ్యాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎల్ గోపీనాథ్ ఆధ్వర్యంలో న్యాయవాదులు యోగాసనాలు వేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు సహకార రఘురాం ప్రసాద్, న్యాయవాదులు పరుచూరి రాఘవేంద్రరావు, పి.సుబ్బారావు, బొప్పన సుబ్రహ్మణ్యేశ్వరరావు, లోక్ అదాలత్ సభ్యులు కొండవీటి ఈశ్వరరావు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. ఎస్ వి ఎల్ క్రాంతి కళాశాలలో కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎస్ వి నాగేశ్వరరావు, యోగా టీచర్ జానుప్రియ, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. **మచిలీపట్నం అర్బన్ :** స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో భారత ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించారు. ముడా చైర్‌పర్సన్ బొర్రా నాగ దుర్గా భవాని విఠల్ మాట్లాడారు. బొర్రా విఠల్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీ లక్ష్మి, డివైఈఓ యు వి సుబ్బారావు, ఏ ఆర్ డిఎస్పి మాధవ రెడ్డి, గురునాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు. స్థానిక భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్‌లో అధికారులు, ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. **చల్లపల్లి :** పురిటిగడ్డ హైస్కూల్ ప్లస్‌లో వేడుకలు నిర్వహించారు. యోగా మాస్టర్ నాగరాజు ఆసనాలు చేయించారు. ప్రధానోపాధ్యాయులైన కె బి యన్ శర్మ మాట్లాడారు.నాదెళ్ళ నరసయ్య,పరుచూరి వెంకటేశ్వరరావు,కర్రా సురేష్,డి గోపాలకష్ణ, కె రమేష్ ,రాంబాబు,జి పావని పాల్గొన్నారు. **గుడివాడ :** స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియం ఆవరణలో యోగామిత్ర కె.డి.వి.ఎన్ శ్రీనివాస్ మాట్లాడారు. స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, సంయుక్త కార్యదర్శి పర్వతనేని అనంద్, స్టేడియం కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో

మచిలీపట్నంలో

కృష్ణాయూనివర్శిటీలో

ధనేకుల ఇంజనీరింగ్ కళాశాలలో

కొండపావులూరులో బెటాలియన్ సిబ్బంది ఆసనాలు

ఎంఎల్ఎ వంశీ మోహన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గన్నవరం

బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన తోమ్మంద్రు మానస ఉన్నత చదువులు చదువుకునేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఆమె తల్లిదండ్రులు ఎమ్మెల్యే వంశీ మోహన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన అయన తన సొంత నిధుల నుంచి రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరవల్లి గ్రామ వైసిపి నాయకులు మానస, తల్లిదండ్రులకు నగదు అందజేశారు. ఇటీవల నాలుగో వార్డు మెంబర్ బెజవాడ కృపారాణి భర్త చనిపోయారు. ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వంశీ రూ.10 వేలు సాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైయస్సార్ సిపి కన్వీనర్ గూడవల్లి సుధాకర్, జిల్లా కార్యదర్శి కొడేబోయిన బాబీ, అత్మూరి బాలాజీ, పిఎసిఎస్ ఛైర్ పర్సన్ అల్లాడి థెరిస్సా, ఎంపిటిసి దూసరి నిర్మల, మోర్ల అంజనేయులు, రాయి గోపాలకృష్ణ, చాంద్ర బుజ్జి , గండి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

నగదును అందజేస్తున్న వైసిపి నాయకులు

జగనన్న సురక్షతో ఎంతో మేలు

గుడ్లవల్లేరు : జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలందరికీ అందేలా వాలంటీర్లు, అధికారులు చర్యలు తీసుకోవాలని గుడివాడ ఆర్‌డిఒ పి.పద్మావతి కోరారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష పథకంపై అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాల్సిన బాధ్యత వాలంటీర్లకు సచివాల సిబ్బందికి, అధికారులకు ఉందని తెలిపారు. అనంతరం వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఐడి కార్డులను ఆమె పంపిణీ చేశారు. ఎంపీడీవో దారపు శ్రీనివాస్ యోగా ఉపయోగాలను వివరించారు. తహశీల్దార్ అబ్దుల్ రహమాన్ మస్తానా, చిన్నగొన్నూరు గ్రామ సర్పంచ్ కోటప్రోలు నాగు, కార్యదర్శి ఎజేయల్ నరసింహారావు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

ఆర్‌టిసి బస్సు ఢీకొని ఎఎన్ఎం మృతి

కోడూరు : కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం మీనా కుమారి తన స్వగ్రామమైన వి.కొత్తపాలెం గ్రామం నుంచి కోడూరు వచ్చేందుకు బుధవారం ఉదయం పాలకాయతిప్పలో బస్సు ఎక్కింది. స్వతంత్రపురం హాస్పిటల్ రోడ్ ఎదురుగా తన తోటి సహోద్యోగులతో బస్సు దిగింది. రోడ్డు క్రాస్ చేసే ప్రయత్నం చేయగా ఇదే క్రమంలో బస్సు ముందుకి కదలడంతో ముందు భాగం తగిలి కింద పడింది. డ్రైవర్ వెంటనే అప్రమత్తమై బస్సు నిలుపుదల చేశాడు. ఆమెను వెంటనే కోడూరు ప్రాథమిక కేంద్రానికి తరలించారు. వెంటనే స్పందించిన వైద్యాధికారులు వైద్యం కోసం అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మీనా కుమారి మతి చెందినట్లు సమాచారం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కోడూరు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు.

పెదముత్తేవి ఆశ్రమ స్థలం పరిశీలన

ప్రజాశక్తి - మొవ్వ

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే గోబర్ దన్ ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం పెదముత్తేవిలోని శ్రీకృష్ణాశ్రమంలోని గల గోశాలలను కష్ణాజిల్లా పంచాయతీ అధికారి ఎస్ వి నాగేశ్వర నాయక్ బుధవారం పరిశీలించారు. ఆయన డి ఎల్ పి ఓ లు ఐ.జ్యోతిర్మయి(మచిలీపట్నం), జి సంపత్ కుమారి (గుడివాడ, ఉయ్యూరు ఇంచార్జి), అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సీతారామయ్య (మచిలీపట్నం) లతో కలిసి ఆశ్రమంలో గల గోబర్ గ్యాస్ ప్లాంట్లను, గోశాలలను, స్థల విస్తీర్ణాన్ని పరిశీలించి దీనికి సంబంధించిన వివరాలను సేకరించారు. దీనికి సంబంధించిన పలు విషయాలను మమ్ముక్షు జన మహా పీఠాధిపతి ముక్తేవిసీతారాం, ఆశ్రమ వాసులు తుర్లపాటి రాధాకృష్ణ, తుర్లపాటి ఆనంద్‌లతో క్షుణ్ణంగా చర్చించారు. త్వరలో సాంకేతిక నిపుణుల బృందం వచ్చి ప్లాంట్ నిర్మించే విషయంపై చర్యలు తీసుకుంటారని ఆయన వివరించారు.

ముద్రగడ తీరుపై జనసేన నిరసన

ప్రజాశక్తి-అవనిగడ్డ

కాపు ఉద్యమ మాజీ నేత ముద్రగడ పద్మనాభం ఇటీవల పవన్ కళ్యాణ్‌నుద్దేశించి విడుదల చేసిన లేఖను పూర్తిగా ఖండిస్తున్నామని అవనిగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు తెలిపారు. బుధవారం జనసేన సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ఇంటి వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముద్రగడ వైసీపీ ముసుగులో ఉన్న బానిస అని పేర్కొన్నారు. గతంలో ఆయన వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఆయనతో సన్నిహితంగా ఉంటూ కూడా కాపుల రిజర్వేషన్ కోసం నోరు విప్పలేదన్నారు. రిజర్వేషన్ ఇవ్వకపోయినా ఆయనతో మంచి సంబంధాలు కొనసాగించి లబ్ధి పొందిన దాఖలాలు ఉన్నాయన్నారు. తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మళ్లీ కాపు ఉద్యమం గుర్తుకు వచ్చిందన్నారు. కాపు రిజర్వేషన్ కోసం జగన్మోహన్ రెడ్డిపై ఎలాంటి ఒత్తిడి చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, జిల్లా పార్టీ సంయుక్త కార్యదర్శి ఉషా మాన్ షరీఫ్, పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్నాథ్, నూకల లక్ష్మయ్య, మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, లోలా అక్ష నాయుడు దామోదర్, నిరంజన్‌రావు, కోట రాంబాబు, నాగమల్లేశ్వరరావు, చంద్రశేఖర్, భాస్కర్ శ్రీనివాస్, అర్జ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

భవన నిర్మాణాలు నూరు శాతం పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో నిర్మిస్తున్న గ్రామ సచివాలయాలు, ఆర్‌బికెలు, హెల్త్ క్లినిక్ భవనాలు సెప్టెంబర్ ఆఖరు నాటికి నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం, నాడు- నేడు క్రింద అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్లో పంచాయతీరాజ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో సమీక్షించారు. జిల్లాకు మంజూరైన 387 గ్రామ సచివాలయ భవనాలకుగాను ఇప్పటిదాకా 172 పూర్తి కాగా, మరో 47 పూర్తయ్యే దశలో ఉండగా, పునాది స్థాయిలో 77, మొదటి అంతస్తు స్లాబ్ స్థాయిలో 37, రెండో అంతస్తు స్లాబ్ స్థాయిలో 34 భవనాలు ఉన్నాయన్నారు. జిల్లాలో 378 ఆర్బికే భవనాలు మంజూరు కాగా ఇప్పటిదాకా 99 పూర్తి కాగా, మరో 22 పూర్తయ్యే దశలో ఉన్నాయన్నారు. బేస్మెంట్ లెవెల్ 135, రూఫ్ లెవెల్లో 60 ఉన్నాయనీ, వై ఎస్ ఆర్ హెల్త్ క్లినిక్ భవనాలు జిల్లాకు 268 మంజూరు కాగా, ఇప్పటిదాకా 67 పూర్తికాగా, మరో 16 పూర్తయ్యే దశలో ఉండగా, బే స్మెంట్ లెవెల్లో 90, రూఫ్ లెవెల్ 51 ఉన్నాయన్నారు. జగనన్న లేఔట్లలో మెరక పనులు, అప్రోచ్ రోడ్లు, అంతర్గత రోడ్ల పనులు వేగవంతం చేయలని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఇ కె. విజయ కుమారి, ఇఇ ఏవీఎస్ శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డిఇ, ఎఇలు పాల్గొన్నారు.

ఇ స్టాంపులు ప్రారంభం అభినందనీయం : మండలి

ప్రజాశక్తి-గుడివాడ

దశాబ్ద కాలం నుండి ప్రజలకు అందుబాటులో ఉండే జండులో స్టాంపుల స్థానంలో డిజటలైజేషన్ భాగంగా ప్రభుత్వం ఇ-స్టాంపులను ప్రారంభించడం అభినందనీయమని వైసీపీ సీనియర్ జిల్లా నాయకుడు మండలి హనుమంతరావు అన్నారు. బుధవారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న జండు యాజమాని దినవహి ఉమాకుమార్ నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన డిజటలైజేషన్ ఇ-స్టాంపులను వైసీపీ సినియర్ జిల్లా నాయకుడు మండలి హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రూ.100, రూ.50, రూ.20, రూ.10 నాన్‌జ్యుడీషియల్ స్టాంపుల స్థానంలో ప్రభుత్వం జండుకు ఇ-స్టాంపు లైసెన్సు మంజూరు చేసిందన్నారు.

అమ్మవారికి సారె తీసుకెళ్తున్న మహిళలు

దుర్గమ్మ సన్నిధిలో మంత్రి విశ్వరూప్

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ కనకదుర్గమ్మను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ కుటుంబసభ్యులతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కార్యనిర్వాహనాధికారి పి.గురుప్రసాద్, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రత్నంరాజు, ట్రస్ట్ బోర్డు సభ్యులు బచ్చు మాధవీకష్ణ, ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి పి.చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఆషాఢ మాసం సందర్భంగా శ్రీ కనకదుర్గ లలితా పారాయణ బందం సభ్యులు, శ్రీ సీతారామ స్వామి మహాలక్ష్మి అమ్మవారి గుడి నుండి సంస్థ అధ్యక్షులు లింగిపిల్ల అప్పారావు ఆధ్వర్యంలో, నరసరావుపేట నుండి రమాదేవి బందం కనకదుర్గ అమ్మవారికి సారె సమర్పించారు.

వ్యాపార విస్తరణ అవకాశాలపై సదస్సు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: యుఎఇ ద్వారా వ్యాపారాన్ని విస్తరించడానికి సైఫ్ జోన్ సంస్థ విశేష కృషి చేస్తుందని అసోచామ్ కౌన్సిల్ చైర్మన్ రవికుమార్‌రెడ్డి కటారు తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో రెండు రోజుల పాటు జరిగిన కార్యక్రమాల్లో పలు వివరాలను తెలియచేసేందుకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యుఎఇ ఇతర ప్రాంతాలలో భారతీయ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందన్నారు. యుఎఇ ప్రదాన ఎగుమతి కేంద్రంగా ఉందని, దీని గురించి అవగాహన కల్పించేందుకు విజయవాడ నగరంలో అసోచామ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విజయవాడ పరిసర ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు పలు అవకాశాలను తెలియచేసినట్లు తెలిపారు. ఇక్కడి ఉత్పత్తులకు ఏవిధంగా ఎగుమతి అవకాశాలు ఉంటాయో ఈ కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేసినట్లు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు స్పర్జన్

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థి ఆదూరి స్పర్జన్ ఈ నెల 28, 29, 30 తేదీల్లో విజయనగరంలో జరగబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు అండర్-7 విభాగంలో జిల్లా నుండి ఎంపికయ్యాడు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 ఓపెన్ చేగువేరా మెమోరియల్ పోటీల్లో పాల్గొని రెండో స్థానంలో నిలిచాడు. ఇదే పోటీల్లో పాఠశాలకు చెందిన మరో విద్యార్థి ఆదూరి అడ్విక్ అండర్-9 విభాగంలో మూడో స్థానంలో నిలిచాడు. పిన్న వయసులోనే చెస్ లో విశేష ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఆదూరి స్పర్జన్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.వి.శ్రీనివాసరావు, కరస్పాండెంట్ పాములపాటి రాజారెడ్డి అభినందించారు.

తులసమ్మ జీవితం ఆదర్శనీయం

సంస్మరణ సభలో సిపిఎం సీనియర్ నాయకులు మధు

ప్రజాశక్తి-భవానీపురం: సిపిఎం సీనియర్ నాయకురాలు, మహిళా ఉద్యమంలో గొప్ప సాహసి, ప్రజాతంత్ర ఉద్యమాలను ముందుండి నడిపిన సంపర తులసమ్మ జీవితం ప్రతిఒక్కరికీ ఆదర్శనీయమని సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు అన్నారు. సంపర తులసమ్మ సంస్మరణ సభ బుధవారం భవానీపురంలోని సంపర స్క్వేర్ ఆహ్వానం ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ తులసమ్మ గొప్ప పోరాట యోధురాలు అన్నారు. నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశారని కొనియాడారు. భర్త సంపర తాతబ్బాయి ప్రోత్సాహంతో ప్రజా ఉద్యమాల్లో ధైర్యంగా ముందుండి పోరాటాల్లో పాల్గొన్నారని తెలిపారు. 1969లో మహిళా సంఘంలో తులసమ్మ చురుకైన పాత్ర పోషించారన్నారు. 1965లో కమ్యూనిస్టుల చీలిక సమయంలో ఉద్యమాల నేపథ్యంలో విజయవాడ వన్‌టౌన్‌లో భర్త తాతబ్బాయి జైలు శిక్ష అనుభవించారని తెలిపారు. ఆ సమయంలో తులసమ్మ మొక్కవోని ధైర్యంతో ముగ్గురు కుమారులు, కుమార్తెలకు విద్యనందించి వారిని తీర్చిదిద్దారని తెలిపారు. తులసమ్మ అల్లుడు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వన్‌టౌన్‌లో మహిళా సంఘాన్ని నిర్మించడంలో తులసమ్మ కృషి చేశారన్నారు. మోటూరు ఉదయం, మానికొండ సూర్యావతి, మల్లు స్వరాజ్యం, అల్లూరి మన్మోహిని, భిక్షావతి వంటి వారితో కలిసి పని చేశారన్నారు. ఈ సందర్భంగా తులసమ్మ ఉద్యమ జీవిత చరిత్రపై ప్రచురించిన 'అమ్మంటే తులసివనం' పుస్తకాన్ని సిపిఎం సీనియర్ నాయకులు మధు, సంపర రాంబాబు, సంపర శ్రీనివాసరావు, సంపర సురేష్, సంపర దుర్గ, వి.ఉమామహేశ్వరరావు, అరుణ, వై.వెంకటేశ్వరరావు, ఆర్.రఘు, ప్రభాకర్‌రెడ్డి, వై.కేశవరావు, వి.కృష్ణయ్య, కుండనాల శేషమణి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), స్థానిక కార్పొరేటర్ పడిగపాటి చైతన్యరెడ్డి, సిపిఎం నాయకులు ముజఫర్ అహ్మద్, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

'అమ్మంటే తులసివనం' ఆవిష్కరణలో సిపిఎం నేతలు మధు, వైవి,వి.ఉమా, రఘు తదితరులు

మంచినీటి కాలుష్యాన్ని అరికట్టండి : సత్యబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్: నగరంలో మంచినీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, దీని నివారణకు నగరపాలక సంస్థ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన డివిజన్‌లో పర్యటించి స్థానికుల నుంచి మంచినీటి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. టైలర్ పేట, బెజ్జాడ మేడ వీధి, బంకా కామరాజు వీధి ప్రాంతాలలో సిపిఎం ప్రతినిధులు పర్యటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చీమల మందు వాసన, లేత పసుపు రంగులో నీరు సరఫరా కావడంతో ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. చెత్త పన్ను, నీటి పన్ను, నీటి మీటర్లు, ఇంటి పన్నులపై ఉన్న శ్రద్ధ పరిశుభ్రమైన మంచినీరు, తగినంత మంచినీరు అందించడంపై లేదన్నారు. పాడైన పాత పైపులైన్లు మార్చడానికి, బోరింగులు మరమ్మతు చేయడానికి, తగినంత సిబ్బందిని నియమించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమస్యపై నగరపాల సంస్థ సర్కిల్-1 డిఇ నారాయణమూర్తికి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు కె.సూరిబాబు, ఎస్.సుబ్బారెడ్డి, పి.రాజు, జి.బాల, దుర్గారావు పి.శ్రీనివాస్, డి.శ్రీను పాల్గొన్నారు.

మురుగునీటిని చూపుతున్న మహిళలు

22 శాతం పెరిగిన వేర్‌హౌసింగ్ లావాదేవీలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

విజయవాడ నగరంలో 22 శాతం వేర్ హౌజింగ్ లావాదేవీలు పెరిగాయని నైట్ ఫ్రాంక్ ప్రతినిధి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వేర్ హౌస్ మార్కెట్ 2023 రిపోర్టు ప్రకారం నగరంలో 2023 ఆర్థిక సంవత్సరంలో 22 శాతం వృద్ధితో ఒక మిలియన్ చదరపు అడుగుల వేర్ హౌజింగ్ లావాదేవీల పరిమాణం నమోదు చేసిందన్నారు. అజియో, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రధానమైన ఇ కామర్స్ ప్లేయర్‌ల నుండి ట్రాక్షన్‌ను సాధించినట్లు తెలిపారు. విజయవాడ మార్కెట్‌లో ఆన్‌లైన్ విక్రేతలు, థర్డ్‌పార్టీ లాజిస్టిక్స్ ప్రొవైడర్ల నుండి కూడా డిమాండ్ పెరుగుతుందన్నారు.

రిటైనింగ్ వాల్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి-భవానీపురం: స్థానిక 45వ డివిజన్‌లోని కొండ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తున్నట్లు వైసీపీ నాయకులు మైలవరపు కృష్ణ అన్నారు. స్థానిక 45వ డివిజన్ పరిధిలో కబేళా ఫ్లైఓవర్ పక్కనఉన్న గంగరాజు క్వారీలో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కురిసిన వర్షాలకు కొండమీద పిచ్చింగ్ జారిపోవడంతో స్థానికులు ఇబ్బందులు గమనించిన 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురీ లావణ్య ఈ విషయాన్ని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు దష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి అధికారులను ఆదేశించారన్నారు. ఈ నేపథ్యంలో రూ.11 లక్షల వ్యయంతో రిటైనింగ్‌వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్తా శ్రీనివాస్ (వాసు), బైపినేని కోటేశ్వరరావు, ముత్యాల రాంబాబు, బోర మల్లేశ్వరరెడ్డి, సిహెచ్.లక్ష్మణ, టి.రాజేంద్ర ప్రసాద్, జి.రామయ్య, ఏలూరు కిరణ్, రాజు, కాంట్రాక్టర్ రామారావు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివి : బాబూరావు

ప్రజాశక్తి-వన్‌టౌన్: సిపిఎం సీనియర్ నాయకులు పిన్నిబోయిన వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. వెంకటేశ్వరరావు సంతాప సభ పంబా కోటేశ్వరరావు అధ్యక్షతన పెజ్జొనిపేటలో బుధవారం నిర్వహించారు. తొలుత వెంకటేశ్వరరావు చిత్రపటానికి సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బి.సత్య బాబు, సీనియర్ నాయకులు రోశయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాబూరావు మాట్లాడుతూ వెంకటేశ్వరరావు తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారన్నారన్నారు. దాదాపు 50 సంవత్సరాలకు పైగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీని విడవకుండా పూర్ణానందంపేట, పెజ్జొనిపేట బాప్టిస్ట్ పాలెం ప్రాంతాల్లోని ప్రజల సమస్యలపైన నిరంతరం పనిచేసేవారని తెలిపారు. రైల్వే ట్రాక్ వెంబడి ఇళ్ల తొలగింపు సందర్భంలో పేదలకు న్యాయం చేసే విధంగా ప్రజలందరినీ సమీకరించి పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప, సిటీ కాంగ్రెస్ నాయకులు మీసాల రాజేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ మణెమ్మ, స్థానిక టిడిపి నాయకులు ఇత్తడి చార్లెస్, సిపిఎం నాయకులు వామక్షారావు తదితరులు పాల్గొన్నారు.

సభలో ప్రసంగిస్తున్న సిపిఎం నాయకులు బాబూరావు

అత్యాధునిక టైల్ ఫిక్సింగ్‌పై పిడిలైట్ ప్రచారం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

నిర్మాణ, రసాయనాల తయారీలో అగ్రగామిగా ఉన్న పిడిలైట్ టైల్ ఫిక్సింగ్ కోసం ట్రెడిషనల్ సెలక్షన్ ఉపయోగించడం వల్ల కలిగే పరిణామాలపై అవగాహనను పెంచే కొత్త ప్రచారాన్ని ప్రారంభించినట్లు పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ సుధాన్షు వాట్స్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టైల్స్ వాడకం గత కొన్ని దశాబ్దాలుగా గణనీయమైన మార్పుకు గురైందన్నారు. సంప్రదాయ టైల్-ఫిక్సింగ్ పద్ధతులకు కట్టుబడి ఉండటం వల్ల కొత్త-యుగం కస్టమర్ల అభివద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా ఉండకపోవచ్చన్నారు. సిరామిక్ టైల్స్‌కు వెనుక భాగంలో మట్టి ఉపరితలం ఉంటుందన్నారు. అది సిమెంట్‌తో బాగా బంధిస్తుందన్నారు. ఈ రోజు ఎక్కువగా విట్రిఫైడ్ టైల్స్ ఉపయోగిస్తున్నారని, వెనుక భాగంలో మృదువైన, పోరస్ లేని ఉపరితలం ఉంటుందని తెలిపారు. టైల్స్‌ను ఇన్‌స్టాల్ చేసేటప్పుడు ప్రజలు ఎదుర్కొనే సాధారణ సమస్యలను తగ్గించడానికి తొలగించడానికి రోఫ్‌టైల్ రూపొందించబడ్డాయన్నారు.

కిచెన్ వేర్‌కు ప్రసిద్ధి 'స్పార్ష్ పెర్ల్'

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

స్పార్ష్ పెర్ల్ కంపెనీ 2027 నాటికి కుళాయిల మార్కెట్లో 59.2 బిలియన్లకు చేరుకుంటుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నరేష్ కుమార్ గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. శానిటరీ వేర్ బాత్‌రూమ్ యాక్సెసరీస్‌లో విజయవాడలో అతిపెద్ద డిస్ట్రిబ్యూటర్ కలకత్తా ట్యూబ్ కంపెనీ తో కలిసి దూకుడుగా పని చేస్తోందన్నారు. వంటగది, బాత్రూమ్‌లో ఎక్కువగా ఉపయోగించే కుళాయి పరికరాలు ప్లంబింగ్ వ్యవస్థలో అంతర్భాగం, నీటి ప్రవాహాన్ని నియంత్రిస్తాయని తెలిపారు. కుళాయిలలో, బాత్‌రూమ్, కిచెన్ సెగ్మెంట్ అత్యంత వేగవంతమైన వృద్ధిని సాధిస్తోందని పేర్కొన్నారు. మాడ్యులర్ బాత్రూమ్, కిచెన్ ట్రెండ్ పెరుగుతున్న కారణంగా, ప్రజలు అధునాతనమైన అంతర్నిర్మిత ఉపకరణాలను ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. వివిధ రకాల వినియోగదారుల అవసరాలను తీర్చడానికి, స్పార్ష్ పర్ల్, ప్రముఖమైనదన్నారు. అతిపెద్ద డిస్ట్రిబ్యూటర్ కలకత్తా ట్యూబ్ కంపెనీతో కలిసి పని చేస్తోందని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.